శుక్రవారం 24, జనవరి 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



షెడ్యూల్ ప్రకారమే దయాఫ్రమ్ వాల్

8



# దావోస్‌లో ఏపీ హిట్టు!

- ప్రపంచ వేదికపై సీఎం టీం వ్యూహాత్మక ప్రమోషన్
- దిగ్గజ సంస్థల ముందు పాలసీలు, అవకాశాలు, ఆలోచనలు
- పెట్టుబడులతో రాష్ట్రానికి రావాలంటూ సాదర ఆహ్వానం
- భేటీలు, సదస్సులు, చర్చలలో ఏపీని ఆవిష్కరించిన చంద్రబాబు
- మార్క్స్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకూ ఏకబిగిన సాగిన చర్చలు
- నెట్వర్క్ విస్తరణ, బ్రాండ్ ప్రమోషన్‌లో సక్సెస్
- ఆశావహంగా ముగిసిన సీఎం బృందం దావోస్ టూర్
- ఢిల్లీకి చేరుకుంటున్న సీఎం చంద్రబాబు బృందం

2

## డేటా సెంటర్లు.. రెండేళ్లలో రెట్టింపు

- టెక్ హబ్‌గా అవతరించనున్న విశాఖపట్నం
- భారత్‌లో ఇండియా ఏఐ మిషన్ ద్వారా ఏఐలకు ప్రోత్సాహం
- ఏపీలో దేశంలోనే తొలి ఏఐ యూనివర్శిటీ
- ఏఐ ఎనర్జీ ఇంపాక్ట్‌పై సదస్సులో మంత్రి నారా లోకేష్

4





ఐటీ మంత్రి లోకేష్ బర్త్ డే సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల రక్తదానం

(రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా
మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు.. లోపలి పేజీల్లో)



## సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిగా నిలిచారు

నేతలు, కార్యకర్తలు, అభిమానులకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు

దావోస్‌లో దిగ్గజాలతో మంత్రి లోకేష్ వరుస భేటీలు

# పుట్టినరోజునా.. పెట్టుబడుల వేట!

- కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే శుభవార్తంటూ తీపి కబురు
- లోకేష్ తపనకు.. ఇతర రాష్ట్రాల ప్రతినిధులు హ్యాట్సాఫ్

దావోస్ (చైతన్యరథం): రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించి ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు దాదాపు ఏడాదిపాటు యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి విజయం సాధించిన పోరాట యోధుడు నారా లోకేష్. గురువారం ఆయన పుట్టినరోజు. తన బర్త్ డే అన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా మంత్రి దావోస్‌లో పెట్టుబడుల వేటలో మునిగిపోయారు. ఉదయం నుంచే దావోస్‌లో పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ అవుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు తీరిక లేకుండా శ్రమించారు. ఏపీలో ఆర్‌ఈ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పాలని ఎన్విజన్ సీఈఓ లీ జంగ్ తో జరిపిన భేటీలో మంత్రి లోకేష్ కోరారు. టెపా ద్వారా యూరోపియన్ మార్కెట్‌కు కనెక్ట్ చేయాలని కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లాను, ఏపీలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని అపోలో టైర్స్ వైస్‌చైర్మన్ నీరజ్ కన్వర్‌ను, విద్యారంగంలో ప్రపంచస్థాయి శిక్షణా కార్యక్రమాలకు సహకరించాలని డబ్ల్యుఇఎఫ్ న్యూఎకానమీ ఆపరేషన్స్ హెడ్ శ్రీరామ్ గుత్తాను, బీరు తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని హైన్ కెన్ సీఈఓ డెన్ బ్రింక్‌ను, ఏపీలో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేయాలని ఎజిలిటీ వైస్ చైర్మన్ తారిఖ్ సుల్తాన్‌ను, ఏపీలో మరో 10వేల మందికి ఉపాధి కల్పించేలా హెచ్‌సీఎల్ ని విస్తరించాలని ఆ సంస్థ సీఈఓ కళ్యాణ్ కుమార్‌ను, బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో క్యాన్సర్ చికిత్సలో కలసి పనిచేయాలని కేరింగ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బోరో డ్రోపులిక్‌ను మంత్రి లోకేష్ కోరారు. అదే విధంగా కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంస్థ సీఈఓ రవికుమార్‌తో భేటీ అనంతరం ఈ సంస్థ నుంచి త్వరలోనే ఏపీకి శుభవార్త అందుతుందని తీపి కబురు చెప్పారు. అధికారం చేజిక్కింది కదా అని మంత్రి లోకేష్ ఆడంబరాలకు పోలేదు. 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విరామం లేకుండా పనిచేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రి లోకేష్ పడుతున్న తపనను దావోస్‌లో ప్రత్యక్షంగా చూస్తున్న ఇతర రాష్ట్రాల ప్రతినిధులు హ్యాట్సాఫ్ యువర్ ఎఫర్ట్స్ అంటూ అభినందనలు చెబుతున్నారు.

(వివరాలు లోపలి పేజీల్లో)

# దావోస్‌లో ఏపీ సూపర్ హిట్!

- ప్రపంచ వేదికపై సీఎం టీం వ్యూహాత్మక ప్రమోషన్
- దిగ్గజ సంస్థల ముందు పాలసీలు, అవకాశాలు, ఆలోచనలు
- పెట్టుబడులతో రాష్ట్రానికి రావాలంటూ సాదర ఆహ్వానం
- భేటీలు, సదస్సులు, చర్చలలో ఏపీని ఆవిష్కరించిన చంద్రబాబు
- మార్స్క్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకూ ఏకబిగిన సాగిన చర్చలు
- నెట్వర్క్ విస్తరణ, బ్రాండ్ ప్రమోషన్‌లో సక్సెస్
- ఆశావాహంగా ముగిసిన సీఎం బృందం దావోస్ టూర్
- ఢిల్లీకి చేరుకుంటున్న సీఎం చంద్రబాబు బృందం




దావోస్ (చైతన్య రథం): ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతమైంది. ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు, అధిపతులు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే.. మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఏపీ బ్రాండ్‌ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు.

## సమావేశాలు సఫలం

ప్రపంచ దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధరంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు... పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబర్చాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయి.

## పర్యటన మొదటి రోజు

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్‌కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్‌కుమార్‌కు ప్రతిపాదించారు.

## స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ

స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్ట్స్‌ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

**స్విస్‌మెన్:** రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు.

**ఓర్లికాన్:** రాష్ట్రంలో అడ్వాన్స్ కోటింగ్ సెంటర్ ఆవశ్యకత ఉందని, అలాగే ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఎనర్జీ, టూలింగ్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, పరిశోధన కోసం ఏఎం సెంటర్ నెలకొల్పవచ్చని... వీటిని 'ఓర్లికాన్' వినియోగించుకోవచ్చని చంద్రబాబు వివరించారు.

**ఆంగ్స్ట్ ఫిస్టర్:** అడ్వాన్స్డ్ సీలింగ్ సొల్యూషన్స్ ప్లాంట్, యాంటీవైబ్రేషన్ సిస్టమ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయమని 'ఆంగ్స్ట్ ఫిస్టర్'ను కోరారు.

**స్విస్ టెక్స్‌టైల్:** ఏపీ టెక్స్‌టైల్ రంగంలో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోసం 'స్విస్ టెక్స్‌టైల్స్'కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానం పలికారు.

## జ్యూరిచ్‌లో అపూర్వ స్వాగతం

పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లో దిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, అధికారుల బృందానికి జ్యూరిచ్ విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. పెద్దఎత్తున తరలివచ్చిన యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. జ్యూరిచ్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రాలకు వస్తున్న పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. అలాగే, జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. నిత్య స్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని.... మళ్లీ జన్మంటూవుంటే తెలుగుబిడ్డగానే పుడతానని అన్నారు. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలి... కర్మభూమిని పట్టించుకోవాలి... జన్మభూమికి అవకాశాలు కల్పించాలని జ్యూరిచ్ వేదికగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. యూరప్‌లోని 12 దేశాలనుంచి సమావేశానికి తెలుగు ప్రజలు హాజరయ్యారు.

## పర్యటన రెండవ రోజు

పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర -2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో వెల్లడించారు.

**ఆసక్తి చూపిన 'మార్స్క్':** ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్లపైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని విన్సెంట్ క్లర్క్‌కు తెలిపారు.

**సిస్కో:** డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ-నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుతో పాటు, నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు.

**ఎల్జీ కెమ్:** దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ అయిన ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌తో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట -విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకువున్న అవకాశాలను పరిశీలించమని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.

**కార్ల్స్‌బెర్గ్ గ్రూప్:** పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరివంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు ఏపీ రైతులతో భాగస్వామి కావాలని కోరారు.

**ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు:** అనకాపల్లిలో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/ నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. అలాగే, వెల్‌స్పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు.

## పర్యటన మూడవ రోజు:

**గూగుల్ క్లౌడ్:** సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రం చేసుకోవాలని కోరారు.

**పెట్రోనాస్:** మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు.

**పెప్సీకో:** ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని కోరారు.

**బహ్రెయిన్ ప్రతినిధులు:** బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

**బిల్‌గేట్స్‌తో భేటీ:** ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్ బోర్డులు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు కోరారు.

**హిందుస్థాన్ యూనిలీవర్:** ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

**సెన్మట్:** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ - స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

**డీపీ వరల్డ్:** ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ఈ మేరకు చర్చలు జరిపారు. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు.

- (మిగతా వివరాలు 3లో)

## 2030కి వాతావరణ లక్ష్యసాధనకు

# 4 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరం



- పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనకు నిబద్ధతతో భారత్ అడుగులు
- ప్రపంచంలోనే మేటిగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ చర్యలు
- వాతావరణ పరిష్కారాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

దావోస్ (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అధిగమించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు క్లీన్ ఎనర్జీ రంగంలో భారీగా పెట్టుబడులు అవసరమవుతాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 2030 నాటికి వాతావరణ పరిష్కారాల కోసం ప్రైవేట్ పెట్టుబడి వ్యూహాలను సిద్ధం చేయడంపై రెన్యూ యాన్యువల్ లీడర్స్ ఫోరం ఆధ్వర్యాన దావోస్ హార్డ్ రాక్ హోటల్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సమావేశం లో రెన్యూ ఛైర్మన్, సీఈఓ సుమంత్ సిన్హా, బ్రెజిల్ వాతావరణ విభాగం కార్యదర్శి అంబాసిడర్ ఆంద్రో కొరియా డొ లాగో, ఇంటర్నల్ ఎనర్జీ ఏజెన్సీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఫతి బిరోల్ పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధనం, వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి 2030 నాటికి సంవత్సరానికి 4 ట్రిలియన్ డాలర్ల అవసరమని అంచనాగా ఉందన్నారు. 2050 నాటికి క్లీన్ హైడ్రోజన్ డిమాండ్ 125-585 Mtpa మధ్య ఉండవచ్చు. అప్పటికి గ్రీన్ హైడ్రోజన్ ప్రపంచ సరఫరాలో 50 నుంచి 65శాతంతో ఆధిపత్యం చెలాయిస్తుంది. గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ మార్కెట్ పరిమాణం 2024లో 6.49 బిలియన్ డాలర్లను అధిగమించింది. 2032 వరకు ఇది సగటున 31 శాతం పెరుగుతుందని అంచనా ఉందని మంత్రి లోకేష్ చెప్పారు.

భారతదేశ పునరుత్పాదక శక్తి సామర్థ్యం 2024లో 200 GW మైలురాయిని అధిగమించింది. 2030 నాటికి 500 GWకి చేరుకోవాలన్న నిబద్ధతతో ప్రణాళి కాబద్ధంగా అడుగులు వేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సౌర శక్తిని ప్రోత్సహించడానికి భారతదేశం ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ISA) సహ-స్థాపన చేసింది. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్.. స్టీల్, సిమెంట్, కెమికల్స్ వంటి క్లిష్టమైన రంగాలను లక్ష్యంగా చేసుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2030నాటికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షలకు పైగా ఉద్యోగాలు సాధించాలన్న కృతనిశ్చయంతో ఉంది. సౌర వ్యవసాయం, గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల కోసం PM-KUSUM వంటి కార్యక్రమాలు అమలుచేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

డీకార్బనైజ్డ్ ఎకానమీకి బెంచ్‌మార్క్ సెట్ చేస్తూ పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచ అగ్రగామిగా అవతరించేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన పురోగతిని సాధిస్తోంది. సౌర, పవన శక్తి, వరుసగా 4.2 GW, 4.1 GW సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ఉత్పత్తికి వెన్నెముకగా నిలుస్తాయి. 1 GW కర్నూల్ అల్ట్రా మెగా సోలార్ పార్క్ వంటి ప్రముఖ ప్రాజెక్టులతో సహా, 4 GW కెపాసిటీని కలిగిన ఉన్న 4 సోలార్ పార్క్‌లు ఏపీకి రాబోతున్నాయి. 34 GW సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ పవర్ (PSP) ప్రాజెక్టుల కోసం 29 ప్రాంతాలను గుర్తించింది. సోలార్, విండ్, సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్టుల కోసం 80,000 ఎకరాల భూమిని సర్వే చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 5230 మెగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ (IRESP) త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. 2030 నాటికి 18 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. విశాఖపట్నం, కృష్ణపట్నంలలో 30 మెగా వాట్ల సామర్థ్యంతో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లను ప్రతిపాదించాం. స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇండెక్స్ (SEEI)-2023లో ఆంధ్రప్రదేశ్ 2వ స్థానంలో ఉందని మంత్రి లోకేష్ చెప్పారు.

# దావోస్‌లో ఏపీ సూపర్ హిట్!

(2వ పేజీ తరువాయి)

**పలువురితో భేటీలు:** స్విట్జర్లాండ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నిక్లాస్ శామ్యూల్ గుగ్గర్, యాక్సెస్ హెల్త్ కేర్ సీఈవో అనురాగ్ జైన్, వాడ్‌కు చెందిన కౌన్సిలర్ ఆఫ్ స్టేట్... క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్డ్, ఇసాబెల్లా మోరెట్, సింగపూర్ డిప్యూటీ పీఎం హెంగ్ స్వీ కీట్, యూఎన్ అండర్ సెక్రటరీ జనరల్ అనాక్లాడియా రాస్బాచ్‌తో సమావేశమయ్యారు.

**'టీమిండియా' మీడియా మీట్**

దావోస్ పర్యటనలో చివరిగా.. ఇండియన్ పెవిలియన్‌లో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల మంత్రులతో కలిసి మాట్లాడారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భారత్ తొలిసారి 'టీమిండియా' భావనతో ఒకే వేదికపైకి వచ్చిందని, అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా సదస్సులో పాల్గొన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. తమ దగ్గర పెట్టుబడుల కోసం రాష్ట్రాలన్నీ వేరువేరుగా పోటీపడినా, పరస్పరం సహకరించుకుని భారతదేశ సమైక్య స్ఫూర్తిని చాటాయని కొనియాడారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారతదేశానికి స్వర్ణయుగం ప్రారంభమైందని, మోదీ నాయకత్వంలో ఇండియా బ్రాండ్ బలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్‌పై అందరూ నమ్మకంగా ఉన్నారని చెప్పారు.

**సంస్కరణలు, స్థిరమైన వృద్ధి, సాంకేతికత మన బలం**

బ్లూమ్‌బెర్గ్ అంచనాల ప్రకారం 2028 నాటికి పెరుగుతున్న జీడీపీ వృద్ధితో భారత్ అగ్రగామి దేశంగా ఎదుగుతుందని, ఇక తిరుగు ఉండదని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు, స్థిరమైన వృద్ధి రేట్లు, అధునాతన సాంకేతికత వినియోగంలో భారత్ ఇప్పుడు ఉన్నతస్థానంలో ఉందన్నారు. ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, ఇతర కీలకమైన రంగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. భారతదేశం గ్రీన్‌ఎనర్జీ, టెక్నాలజీకి కేంద్రంగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. పలు గ్లోబల్ టెక్ కంపెనీల సీఈఓలు భారతీయ మూలానికి చెందినవారని, ఆవిష్కరణలు- నాయకత్వంలో తమ ప్రతిభను భారతీయులు చూపిస్తారని... అందుకే ప్రపంచ దేశాలన్నీ భారతీయుల్ని ఆమోదిస్తున్నాయని చెప్పారు.

**2047 నాటికి అగ్రదేశంగా భారత్**

భారతదేశ వృద్ధిలో ఈ కీలక సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు ప్రపంచ పెట్టుబడిదారులకు దావోస్ వేదికగా పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన చంద్రబాబు.. భారత్ నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, బలమైన నాయకత్వం, టీమ్‌వర్క్‌తో... 2047 నాటికి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**1997 నుంచి నేటికి పోటీ పెరిగింది**

తాను 1997 నుంచి దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులకు హాజరవుతున్నానని... అప్పటికన్నా ఇప్పుడు పోటీ పెరిగిందని, అలాగే ఈసారి అపూర్వ ఆహ్వానం లభించిందని చెప్పారు. మహారాష్ట్ర, తెలంగాణవంటి రాష్ట్రాలతో పోటీపడి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు.



అందుకుతగ్గట్టుగా స్పష్టమైన విజన్‌తో కష్టపడుతున్నామని తెలిపారు. వచ్చేవన్నీ గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రోజులని.. అందుకే వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పర్యావరణ సుస్థిరత కోసం 165 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మీడియా మీట్‌లో చంద్రబాబును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్.. టెక్నాలజీ మ్యాన్‌గా కొనియాడారు. పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ఒక ఐకాన్‌గా అభివర్ణించారు.

**తిరుగు ప్రయాణం వేళ భేటీలు:** దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్-ఛైర్మన్ ఆంద్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చించారు. అనంతరం సీఎం బృందం దావోస్‌నుంచి జ్యూరిచ్‌కు రోడ్డుమార్గంలో చేరుకుంది. అక్కడినుంచి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేష్ మరో రోజు అదనంగా దావోస్‌లో ఉండనున్నారు. ఈరోజు మరికొంత మంది పారిశ్రామికవేత్తలతో భేటీ అనంతరం రేపు లోకేష్ తిరుగుప్రయాణం కానున్నారు. నాలుగవసారి సీఎం అయిన తరువాత చేపట్టిన తొలి విదేశీ పర్యటన సంతృప్తినిచ్చిందని... రానున్న రోజుల్లో ఈ చర్చలు మంచి ఫలితాలను ఇస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# రెండేళ్లలో డేటా సెంటర్ల సామర్థ్యం రెట్టింపు

- టెక్ హబ్‌గా అవతరించనున్న విశాఖపట్నం
- భారత్‌లో ఇండియా ఏఐ మిషన్ ద్వారా ఏఐలకు ప్రోత్సాహం
- ఏపీలో దేశంలోనే తొలి ఏఐ యూనివర్శిటీ
- ఏఐ ఎనర్జీ ఇంపాక్ట్‌పై సదస్సులో మంత్రి నారా లోకేష్

దావోస్ (చైతన్యరథం): భారతదేశం డేటా సెంటర్ సామర్థ్యం రాబోయే రెండేళ్ళలో రెట్టింపై 2000 మెగావాట్లకు చేరుకోనుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏఐ ఎనర్జీ ఇంపాక్ట్ అనే అంశంపై దావోస్ కాంగ్రెస్ హెూటల్‌లో జరిగిన సదస్సుకు మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఎనర్జీ విజన్ (బెల్జియం) సీఈఓ మిచైల్ సెన్స్, ఆట్కిన్స్ రియలీస్ ప్రెసిడెంట్ లాన్ లెస్లీ ఎడ్వర్డ్స్ (కెనడా), మార్వెల్ ఫ్యూజన్ సీఓఓ హీక్ ఫ్రెండ్, షెల్ వైస్ ప్రెసిడెంట్ లాజ్లో వర్రో, నెబిఎస్ సీఈఓ ఆర్కడీ వోలోజ్ (నెదర్లాండ్స్), ఎమిరేట్స్ న్యూక్లియర్ ఎనర్జీ కార్పొరేషన్ సీఈఓ మహమ్మద్ అల్ హమాదీ, లిబర్టీ గ్లోబల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మ్యాన్యువల్ కొన్ స్టామ్, సాంబనోవా సీఈఓ రొడ్రిగో లియాంగ్, క్రోసో సీఈఓ చేజ్ లోచ్ మిల్లర్, మెయిన్ స్ప్రింగ్ ఎనర్జీ సీఈఓ షానోన్ మిల్లర్, కామన్ వెల్త్ ఫ్యూజన్ సిస్టమ్స్ సీఈఓ బాబ్ మంగార్డ్, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో లోకేష్ మాట్లాడుతూ... ఏఐ డేటా సార్వభౌమాధికారం, డేటా స్థానికీకరణపై ప్రపంచదేశాలు దృష్టిసారించాయన్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఎనర్జీ వినియోగంలో ప్రస్తుతం డేటా సెంటర్ల వినియోగం 1 నుంచి 2 శాతం వరకు ఉంటుంది. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) తన ఇటీవలి నివేదికలో డేటా సెంటర్ల నుండి విద్యుత్ డిమాండ్ 2030 నాటికి 233 టెరావాట్-గంటలు (ుఔష్ట్ర) ఉంటుందని అంచనా వేసింది, ఇది మొత్తం డిమాండ్ 6000 ుఔష్ట్రలో 3-4 శాతం గా ఉంది. ప్రస్తుతం డేటా కేంద్రాలు నిర్దిష్ట దేశాలు, ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉండటంతో ఆ ప్రాంతాల్లో ప్రభావం గణనీయంగా ఉంది. ఐర్లాండ్‌లో మొత్తం అవసరంలో 17 శాతం ఎనర్జీని డాటా సెంటర్లు వినియోగిస్తున్నాయి. అమెరికాలోని వర్జీనియా డాటా సెంటర్ క్యాపిటల్‌గా ఉంది, ఆ రాష్ట్రంలో 25 శాతం కంటే ఎక్కువ ఎనర్జీ



వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో డేటా సెంటర్‌లు ముఖ్యంగా హైపర్ స్కేలర్‌లు మరింత శక్తి సామర్థ్యాలతో ఆకుపచ్చగా ఉండాలి. డేటా సెంటర్ల శక్తి వినియోగాన్ని తగ్గించే దిశగా హార్డ్‌వేర్, ఎవాుజ నిర్వహణను మెరుగుపరచుకోవాల్సి ఉంది. డైనమిక్ వోల్టేజ్, ఫ్రీక్వెన్సీ స్కేలింగ్ (ఱఎఖీూ) వంటి పవర్ మేనేజ్‌మెంట్ టెక్నిక్‌లను ఉపయోగించాలి. ప్రభుత్వాలు డేటా సెంటర్లకు ఇచ్చే ప్రోత్సాహకాల్లో ఎనర్జీ సామర్థ్య భాగాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

భారతదేశంలో ఏఐ మార్కెట్ 2030 నాటికి 28.3 బిలియన్ల అమెరికా డాలర్లకు పెరుగుతుంది, సగటున దాదాపు 28 శాతం వృద్ధి చెందుతుంది. భారత ప్రభుత్వం ఏఐ సామర్థ్యాన్ని గుర్తించి, ఇండియా ఏఐ మిషన్ అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి బడ్జెట్‌లో రూ. 10,300 కోట్లు (సుమారు 1.2 బిలియన్ల అమెరికా డాలర్లు) కేటాయించింది. ఏఐపై దృష్టి సారించిన అనేక స్టార్టప్‌లు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం ఇంటర్నెట్ సీ కేబుల్స్‌తో పాటు డేటా సెంటర్లు, ఏఐ, ఇతర డీప్‌టెక్ వెంచర్‌లతో కొత్త టెక్ హబ్‌గా అవతరిస్తోంది. ఏఐ ప్రాధాన్యతను గుర్తించి ఏపీలోని విద్యార్థులకు 7 నుంచి 9వ తరగతి వరకు పాఠ్యాంశాల్లో ఏఐని త్వరలో ప్రవేశపెట్టబోతున్నాం. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, సుస్థిరత, స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్ ఎకో సిస్టమ్ వంటి రంగాల్లో ఏఐ అప్లికేషన్లను అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. దేశంలోనే తొలి ఏఐ యూనివర్సిటీ ఏపీలో ఏర్పాటు కాబోతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

## నేతాజీ ఆశయాలు, త్యాగాలు నిత్య స్ఫూర్తిదాయకం

### - మంత్రి లోకేష్ నివాళి

అమరావతి (చైతన్యరథం): భారతదేశ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన యోధుడు నేతాజీ అని కొనియాడారు. నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను.. అని నేతాజీ నినదించారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఏటా జనవరి 23ను పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నాం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు, త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయి. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలు వెలకట్టలేనివంటూ మంత్రి లోకేష్ అందరికీ పరాక్రమ్ దివస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి లోకేష్ చొరవతో స్వదేశానికి చేరిన కడప వాసి మృతదేహం

### - గుండెపోటుతో మస్కట్‌లో మృతిచెందిన యువకుడు షేక్ అనీష్ అన్సారీ



అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మస్కట్‌లో మృతి చెందిన కడప బిస్మిల్లా నగర్‌కు చెందిన యువకుడు షేక్ మహ్మద్ అనీష్ అన్సారీ మృతదేహం స్వదేశానికి చేరుకుంది. జీవనోపాధి కోసం 32 ఏళ్ల అనీష్ అన్సారీ మస్కట్ వెళ్లారు. అక్కడ గుండెపోటుకు గురికావడంతో ఈ నెల 18న మరణించాడు. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా సాయం చేయాలని కుటుంబ సభ్యులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. అనీష్ అన్సారీ మృతి బాధాకరమని, మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా ఏర్పాట్లుచేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. తన టీం ద్వారా అన్సారీ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించారు.



Office of Nara Lo... @Officeo... · 16h

మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చిన మాట ప్రకారం మస్కట్లో మృతి చెందిన మొహమ్మద్ అనీష్ అన్సారీ గారి మృతదేహాన్ని స్వదేశానికి రప్పించారు. #AndhraPradesh



Lokesh Nara @naralokesh · Jan 19

జీవనోపాధి కోసం మస్కట్ వెళ్లి షేక్ మొహమ్మద్ అనీష్ అన్సారీ గారు మృతి చెందటం అత్యంత బాధాకరం వారిని స్వదేశానికి రప్పించేందుకు సాధ్యమైన ఏర్పాట్లు చేస్తాం. అన్సారీ గారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతున్నాను....

## ఆపద్బాంధవుడు మంత్రి నారా లోకేష్

- కడపలో విద్యుత్ తీగలు తగిలి గాయపడిన బాలుడికి సాయం
- వైద్య ఖర్చులకు రూ.3 లక్షలు అందించి అండగా నిలిచిన మంత్రి
- మంత్రి సాయానికి కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబం




అమరావతి (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిలా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. కడప నగరం అగాడి వీధిలో విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడిన పదేళ్ల బాలుడు షేక్ మహ్మద్ అద్నాన్‌కు అండగా నిలిచారు. వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షలు సాయం అందించి బాధిత కుటుంబానికి ఓదార్పునిచ్చారు. గతేడాది ఆగష్టు 21వ తేదీ మధ్యాహ్నం పదేళ్ల తన్వీర్, అద్నాన్ సైకిల్ పై పాఠశాలకు వెళ్తుండగా.. అగాడివీధిలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో విద్యుద్ఘాతంతో తీన్వర్ మృతిచెందగా, అద్నాన్ తీవ్రంగా గాయపడటం ప్రతిఒక్కరిని కలచివేసింది. గాయపడిన బాలుడికి ప్రభుత్వం ఉచిత వైద్యం అందించింది. ఈ ప్రమాదంలో అద్నాన్ ఒక చేతిని కోల్పోవాల్సి రావడం ఆవేదనను మిగిల్చింది. మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని బాలుడి కుటుంబం.. మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించిన మంత్రి.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల చెక్కును అందజేశారు. బాలుడికి జైపూర్ కృత్రిమ చేయి అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ సాయం పట్ల బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారికి అండగా మంత్రి లోకేష్

- ప్రజాదర్బార్ వినతికి స్పందన
- కణితితో అల్లాడుతున్న చిన్నారికి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా శస్త్ర చికిత్స

అమరావతి (చైతన్యరథం):ముక్కు మీద కణితితో అల్లాడుతున్న చిన్నారికి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చికిత్స అందించి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ చిన్నారికి అండగా నిలిచారు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చిన్నారి అబ్దుల్ గత కొంత కాలంగా ముక్కుమీద కణితితో అల్లాడుతున్నాడు. ఉండవల్లి ప్రజా దర్బార్ ద్వారా మంత్రి లోకేష్‌ను కలిసిన చిన్నారి తల్లిదండ్రులు నూర్ అహ్మద్, పఠాన్ అల్లాబి.. తమ కుమారుడి ముక్కు మీద ఉన్న కణితి తొలగించేందుకు ఆపరేషన్ అవసరమని, వైద్య సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి.. చిన్నారి సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యులు కణితిని తొలగించారు. మంత్రి నారా లోకేష్ సాయంతో తమ కుమారుడు కోలుకున్నాడని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





# ఏపీలో ఆర్‌ఈ పరికరాల తయారీ యూనిట్ నెలకొల్పండి

**- ఎన్విజన్ సీఈఓ లీ జంగ్‌తో భేటీలో మంత్రి నారా లోకేష్ వినతి**



దావోస్ (చైతన్యరథం): ఏపీలో రెన్యువబుల్ ఎనర్జీ (ఆర్‌ఈ ) పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని ఈ రంగంలో ప్రసిద్ధి చెందిన సంస్థ ఎన్విజన్ సీఈఓ లీ జంగ్ ను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. సీఈఓ లీ జంగ్ తో దావోస్ బెల్వేడేర్ లో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పగతిశీల ఆలోచనలతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుందన్నారు. ప్రస్తుతం 11 గిగావాట్లుగా ఉన్న రెన్యువబుల్ ఎనర్జీ స్థాపిత సామర్థ్యాన్ని 2030 నాటికి భారీగా పెంచాలన్నది మా లక్ష్యం. ఇది మొత్తం దేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యంలో 32శాతంగా ఉంది. 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ఏడున్నర లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024 రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ విడిభాగాల తయారీని కూడా ప్రోత్సహిస్తుంది. రెన్యవబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ లో పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది.

ఏపీలో రెన్యువబుల్ ఎనర్జీ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటుచేసి, ప్రోత్సాహక ప్రయోజనాలను అందిపుచ్చుకోండి. గ్రీన్ ఎనర్జీ ట్రాన్సిషన్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సంబంధిత స్టార్టప్ లకు ప్రతిభావంతులైన వర్క్ ఫోర్స్‌ను అభివృద్ధి చేసేందుకు శిక్షణా కార్యక్రమాలు, వర్క్ షాపులు నిర్వహించాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై ఎన్విజన్ సీఈఓ లీ జంగ్ మాట్లాడుతూ.... 2023-24లో 5 గిగావాట్ల ఆర్డర్లతో భారత్‌లో ఎన్విజన్ అగ్రగామి విండ్ టర్బైన్ సరఫరాదారుగా నిలచిందని చెప్పారు. భారతదేశంలో 3 గిగావాట్ల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో పూణే లోని నాసెల్లెలో, బ్లేడ్లల కోసం త్రిచిలో రూ.500 కోట్లతో అత్యాధునిక తయారీ ప్లాంట్లను ఏర్పాటుచేశాం. దేశంలోని ఇతర ప్రాంతాల్లో తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని భావిస్తున్నాం. ఆంధప్రదేశ్ విజ్ఞప్తిపై డైరక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## టెపా ద్వారా యూరోపియన్ మార్కెట్‌కు కనెక్ట్ చేయండి

**- కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లాను కోరిన మంత్రి లోకేష్**



దావోస్ (చైతన్యరథం): కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లా లూసియర్ బ్రాడర్డ్ తో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని కీలక రంగాల్లో స్విస్ కంపెనీలను ఆహ్వానించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్విస్ నుంచి సాంకేతిక వస్త్రాలు, యంత్రాల తయారీ, హార్డ్ వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు, రైలు విడిభాగాల తయారీ, ఫార్మా స్యూటికల్స్, వైద్య పరికరాల తయారీలో ఆర్ అండ్ డి హబ్ లు, విశ్వవిద్యాలయాల సహకారాన్ని కోరుకుంటున్నాం. ట్రేడ్ అండ్ ఎకనమిక్ పార్టనర్ షిప్ అగ్రిమెంట్ (టెపా) ద్వారా స్థానిక తయారీదారులను యూరోపియన్ మార్కెట్‌కు కనెక్ట్ చేసేలా సహకారం అందించండి. ఇంజనీరింగ్, హెల్త్ సైన్సెస్, రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పరిశోధనలకు సహకరించాలని మంత్రి లోకేష్ కోరారు. దీనిపై క్రిస్టెల్లా మాట్లాడుతూ... రూ.6.2 లక్షల కోట్ల స్థూల ఉత్పత్తితో స్విట్జర్లాండ్ జీడీపీలో మేం 11శాతం వాటా కలిగి ఉన్నామని తెలిపారు. నెస్లే, ఫిలిప్ మోరీస్, మెడ్ ట్రానిక్స్, లాజి టెక్ ఇంటర్నేషనల్, డెబియోపామ్ ఇంటర్నేషనల్ వంటి కంపెనీలు మా ప్రాంతంలో గ్లోబల్ ప్లేయర్లుగా ఉన్నాయి. ఏపీ కీలకరంగాల్లో స్విస్ కంపెనీల పెట్టుబడులకు మా వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## దావోస్‌లో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



దావోస్ (చైతన్యరథం): దావోస్‌లోని ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ నాయకత్వంలో, యూరోప్ టీడీపీ బృందం సభ్యులు డా.కిషోర్ బాబు చలసాని, విజయకుమార్ ఆడుసుమిల్లి, ఇతర టీడీపీ యూరోప్ సభ్యులు కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తిరిగి అభివృద్ధి పథంలో దూసుకువెళు తుండటం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయండి

**- అపోలో టైర్స్ వైస్‌చైర్మన్ నీరజ్ కన్వర్‌తో భేటీలో మంత్రి లోకేష్ వినతి**




దావోస్ (చైతన్యరథం): ఏపీలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని టైర్ల తయారీలో అంతర్జాతీయస్థాయి అగ్రగామి సంస్థ అపోలో టైర్స్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ కన్వర్‌ను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. నీరజ్ కన్వర్‌తో దావోస్ బెల్వేడేర్‌లో భేటీ మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... ఆటోమేటివ్ పరిశ్రమలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో కొత్త టైర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. టైర్ టెక్నాలజీ ఆవిష్కరణలు,

రాష్ట్ర నాలెడ్జి ఎకానమీకి దోహదపడేలా ఏపీలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేయండి. టైర్ల తయారీ, నిర్వహణలో శ్రామికశక్తిని తయారుచేసేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక విద్యా సంస్థలతో కలసి పనిచేయండి. స్థిరమైన సప్లయ్ చైన్ నిర్ధారణ, స్థానిక వ్యవసాయ రంగానికి మద్ధతు ఇవ్వడానికి రబ్బరు తోటలు, ప్రాసెసింగ్ కోసం మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టండి. ఏపీలో పర్యావరణ సుస్థిరత, సమాజాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించినందున కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో పాల్గొనాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. మంత్రి లోకేష్ విజ్ఞప్తిపై అపోలో టైర్స్ వైస్ చైర్మన్ నీరజ్ కన్వర్ మాట్లాడుతూ... అపోలో టైర్స్, వ్రేడెస్టెయిన్ బ్రాండ్‌ల క్రింద 100కి పైగా దేశాల్లో అనేక రకాల టైర్ ఉత్పత్తులను తమ సంస్థ మార్కెట్ చేస్తుందని తెలిపారు. 2.3 బిలియన్ అమెరికా డాలర్ల టర్నోవర్‌తో అపోలో టైర్స్ టాప్ 20 గ్లోబల్ టైర్ తయారీదారులలో ఒకటిగా ఉంది. తమ కంపెనీ జర్మనీలోని =వఱటవఅషీవ +ఎఎం, నెదర్లాండ్స్‌లోని అపోలో వ్రేడెస్టీన్ దీఎ కొనుగోళ్ల ద్వారా విస్తరించినట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తులపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని నీరజ్ కన్వర్ తెలిపారు.

## కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి త్వరలోనే ఏపీకి శుభవార్త

**- సంస్థ సీఈఓ రవికుమార్‌తో భేటీ అనంతరం మంత్రి నారా లోకేష్ వెల్లడి**




దావోస్ (చైతన్యరథం): ప్రపంచ ప్రసిద్ధ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుండి ఏపీకి సంబంధించి త్వరలోనే శుభవార్త వస్తుందని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్ రవి కుమార్‌తో దావోస్ బెల్వడేర్‌లో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. రవి కుమార్‌తో భేటీ అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ...కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే గుడ్‌న్యూస్ రాబోతోందని చెప్పారు. శరవేగంగా అభివృద్ధి చెందు తున్న ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యు వబుల్ ఎనర్జీలో డీప్‌టెక్ హబ్‌గా తీర్చి దిద్దాలని నిర్ణయించామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరామన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తున్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలను ప్రకటించామని తెలిపారు. గ్లోబల్ స్కిల్ ఇనియేటివ్‌లో భాగంగా జెనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

## బీరు తయారీ రంగంలో

# పెట్టుబడులు పెట్టండి

**- హైన్ కెన్ సీఈఓ డెన్ బ్రింక్‌ను కోరిన మంత్రి నారా లోకేష్**



దావోస్ (చైతన్యరథం): ఏపీలో బీరు తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఈ రంగంలో అంతర్జాతీయంగా పేరెన్నికగన్న హైన్ కెన్ సంస్థ సీఈఓ డోల్ఫ్‌వాన్ డెన్ బ్రింక్‌ను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఇన్నొవేటివ్ మార్కెటింగ్, బ్రూవరీస్, స్పోర్ట్ స్పాన్సర్ షిప్‌లో పేరొందిన హైన్ కెన్ సంస్థ సీఈఓ డోల్ఫ్‌వాన్ డెన్ బ్రింక్ తో దావోస్ బెల్వడేర్ లో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0ను ప్రకటించామని తెలిపారు. దీనిప్రకారం 10 బిలియన్ డాలర్ల ఎఫ్డీఐలతో సహా రూ.30లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రాష్ట్రంలో 175కి పైగా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేయబోతున్నాం. 2030 నాటికి ఎగుమతులను రెట్టింపుచేసి 40 బిలియన్ డాలర్లకు చేర్చాలని భావిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళు_న్నాం. పరిశ్రమలకు 15రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చేలా ఏపీఈడీబీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశాం. హైన్ కెన్ నుంచి బీరు తయారీ, ఎఫ్ఎంసీజీ సెక్టార్‌లో పెట్టుబడులు పెట్టండి. హైన్ కెన్ అనుబంధ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ ద్వారా బీర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టండి. బలమైన ఓడరేవులు, మౌలిక సదుపాయాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ దక్షిణాసియాలో హైన్ కెన్ కార్యకలాపాలకు వ్యూహాత్మక ప్రాంతం. ముడిసరుకుల సరఫరాకు అన్నివిధాల అనుకూలతలు కలిగిన ఏపీలో హైన్ కెన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు.

హైన్ కెన్ సిఇఓ డెన్ బ్రింక్ మాట్లాడుతూ... 70కిపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హైన్ కెన్‌లో 90వేలమందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. హైన్ కెన్ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్‌లో 37.4శాతం వాటా కలిగి ఉంది. భారతదేశ క్రాఫ్ట్ బీర్ మార్కెట్‌లో 50శాతం వాటా సాధించేందుకు బ్రూడాగ్ భాగస్వామ్యంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాం. హైన్ కెన్ సంస్థ 190 దేశాల్లో బీర్ బ్రాండ్లను కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డెన్ బ్రింక్ తెలిపారు.

## ఏపీలో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేయండి

**- ఎజిలిటీ వైస్ చైర్మన్ తారిఖ్ సుల్తాన్‌కు మంత్రి లోకేష్ వినతి**



దావోస్ (చైతన్యరథం): ఏపీలో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్‌లు ఏర్పాటు చేయాలని సప్లయ్ చైన్, లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రా రంగాల్లో పేరెన్నికగన్న బహుళజాతి సంస్థ ఎజిలిటీ వైస్ చైర్మన్ తారిఖ్ సుల్తాన్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. తారిఖ్ సుల్తాన్‌తో దావోస్ బెల్వడేర్‌లో భేటీ అయిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారతదేశ ఎగుమతుల్లో ఏపీ 16.5శాతం వాటాతో 3వ అతిపెద్ద పోర్టు స్టేట్‌గా ఉందని తెలిపారు. దేశ ఎగుమతుల ఆదాయంలో 6శాతం.. రూ. 1.59 లక్షల కోట్లు ఏపీ సాధించింది. 1054 కి.మీ.ల సుదూర తీర ప్రాంతం, ఆరు ఆపరేషనల్ పోర్టులు కలిగి కార్గో రవాణా కార్యకలాపాలకు పూర్తి అనుకూల వాతావరణం కలిగి ఉంది. దేశంలో 4వ అతి పెద్దదైన విశాఖపట్నం పోర్టు ఈ ఏడాది 35.77 మిలియన్ టన్నుల కార్గో రవాణా చేసింది. కార్గో రవాణాకు అన్నివిధాలా అనుకూలతలు కలిగిన ఏపీలో లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాక్చర్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి. ఓడరేవుల పరిసరాల్లో ఎజిలిటీ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, వేర్ హౌస్‌లు, కోల్డు స్టోరేజిలు ఏర్పాటు చేయండి. రాష్ట్రంలోని విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు.

తారిఖ్ సుల్తాన్ మాట్లాడుతూ ఎజిలిటీ సంస్థ భారత్‌లో బలమైన ఉనికి కలిగి అత్యాధునిక లాజిస్టిక్ సేవలను అందిస్తోందని తెలిపారు. సరుకు రవాణా, కాంట్రాక్ట్ లాజిస్టిక్స్, కస్టమ్స్ క్లియరెన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. భారత్‌లో ఎజిలిటీ లాజిస్టిక్ పార్కు 8లక్షల చదరపు మీటర్ల భూమి కలిగి వేర్ హౌసింగ్, గిడ్డంగులను నిర్వహిస్తోంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో స్థిరమైన వ్యాపార పద్ధతులను అవలంబిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై కంపెనీ సహచరులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తారిఖ్ సుల్తాన్ తెలిపారు.

**ఏపీలో మరో 10వేల మందికి ఉపాధి కల్పించేలా**

## హెచ్‌సీఎల్ ని విస్తరించండి

**- సంస్థ సీఈఓ కళ్యాణ్ కుమార్‌ను కోరిన మంత్రి లోకేష్**



దావోస్ (చైతన్యరథం): ఏపీలో మరో 10వేల మందికి ఉపాధి కల్పించేలా హెచ్‌సీఎల్‌ను విస్తరించాలని ఆ సంస్థ సీఈఓ కళ్యాణ్‌కుమార్‌ను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. హెచ్‌సీఎల్ సీఈఓ కళ్యాణ్ కుమార్‌తో దావోస్ బెల్వేడేర్‌లో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌సీఎల్ విస్తరణ కార్యకలాపాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ పాలసీ 4.0ను వివరించిన మంత్రి లోకేష్... రాష్ట్రంలో మరో 10వేల మందికి ఉపాధి కల్పించేలా హెచ్‌సీఎల్ ను విస్తరించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన కొత్తపాలసీలో టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, మ్యాను ఫ్యాక్చరింగ్ రంగాల్లో ఎఫ్ఐడీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించామని చెప్పారు. ఏపీలోకి రీలొకేషన్ చేసే పరిశ్రమలు, ఎక్విప్‌మెంట్ ఇంపోర్ట్‌కు 50శాతం సబ్సిడీలు ఇవ్వనున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ఏపీ 10శాతం వాటా కలిగి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు, 3 డెడికేటెడ్ ఐటీ స్పెషల్ ఎకనమిక్ జోన్లు ఉన్నాయని లోకేష్ చెప్పారు.

హెచ్‌సీఎల్ సిఇఓ కళ్యాణ్‌కుమార్ మాట్లాడుతూ... తమ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 60కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రస్తుతం తమ సంస్థలో 2.18లక్షల మంది పనిచేస్తున్నా రన్నారు. 2024-25లో హెచ్‌సీఎల్ 4,235 కోట్ల రూపాయల నికరలాభాన్ని ఆర్జించిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ విస్తరణ కార్యకలాపాలకు సిద్ధంగా ఉన్నాం, ఇప్పటికే సంస్థ ప్రతినిధులు మీతో చర్చలు జరిపారు. త్వరలో విస్తరణ కార్యకలాపాలు కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటామని కళ్యాణ్ కుమార్ హామీ ఇచ్చారు.

## విద్యారంగంలో ప్రపంచస్థాయి శిక్షణా కార్యక్రమాలకు సహకరించండి

**- డబ్ల్యుఇఎఫ్ న్యూఎకానమీ ఆపరేషన్స్ హెడ్ శ్రీరామ్ గుత్తాతో భేటీలో మంత్రి లోకేష్ వినతి**

దావోస్ (చైతన్యరథం): ఏపీ విద్యారంగంలో ప్రపంచస్థాయి శిక్షణా కార్యక్రమాలకు సహకరించాలని వరల్డ్ ఎకమికమిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) న్యూ ఎకానమీ, సొసైటీ విభాగం ఎంగేజ్‌మెంట్ అండ్ ఆపరేషన్స్ విభాగం హెడ్ రవి గుత్తాను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. రవి గుత్తాతో దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో భేటీ అయిన మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగానికి గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించేందుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల్లో గ్లోబల్-స్టాండర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను రూపొందించడానికి సహకారం అందించండి. డబ్ల్యుఇఎఫ్ వార్షిక సమావేశం వంటి గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లలో ఆంధ్రప్రదేశ్‌ని విద్యాపరమైన ఆవిష్కరణలు, సాంకేతికతకు కేంద్రంగా ప్రోత్సహించడంలో సహకారం అందించండి. స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యాలకు అనుగుణంగా విద్య, మానవ మూలధనం అభివృద్ధిలో ప్రపంచ ప్రమాణాలను నెలకొల్పాలని నిర్ణయించాం. భవిష్యత్ నైపుణ్యాలు, అభ్యసనా పద్ధతులు, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాం. విద్యాప్రమాణాలను మెరుగుపర్చడానికి ఏఐ, డిజిటల్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతకతలు వినియోగిస్తున్నాం. పరిశ్రమ సంబంధిత అధునాతన శిక్షణ కోసం ఏపీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు.

దీనిపై రవి గుత్తా స్పందిస్తూ... భారతదేశంలో విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో తాము చురుగ్గా పాల్గొంటున్నామని తెలిపారు. బోధన, అభ్యాసం కోసం ఏఐ వినియోగంలో భారత్‌కు మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ మార్కెట్ల కోసం శ్రామికశక్తిని సిద్ధం చేయడంలో భారత సంస్థలతో కలిసి పనిచేస్తామని రవి గుత్తా చెప్పారు.

## బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో

# క్యాన్సర్ చికిత్సలో కలసి పనిచేయండి

**- కేరింగ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బోరో డ్రోపులిక్‌ను కోరిన మంత్రి లోకేష్**



దావోస్ (చైతన్యరథం): ఏపీలో క్యాన్సర్ చికిత్సలో బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో కలిసి పనిచేయాలని కేరింగ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బోరో డ్రోపులిక్‌ను రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. కేరింగ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బోరో డ్రోపులిక్‌తో దావోస్ బెల్వడేర్‌లో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో కలసి జన్యుచికిత్స, అత్యాధునిక ఆరోగ్యసంరక్షణ మౌలిక సదుపాయాల్లో భాగస్వామ్యం వహించాలని కోరారు. దీనిద్వారా రాష్ట్రంలోని క్యాన్సర్ రోగులకు మరింత అందుబాటులో వైద్యసేవలు అందించే అవకాశం కలుగుతుంది. అంతర్జాతీయ బయోటెక్ సంస్థలు, పరిశోధనా సంస్థలతో గ్లోబల్ కొలాబరేషన్‌కు సహకారాన్ని అందించండి. బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో కలిసి ఏపీని బయో టెక్నాలజీ, జన్యుచికిత్సల ప్రాంతీయకేంద్రంగా నిలిపేందుకు క్యాన్సర్ వైద్య పరిశోధనలు, అభివృద్ధికి సహకారం అందించండి. ఏపీలో బయోటెక్నాలజీలో స్థానిక ఆవిష్కరణలు, అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలు, జీన్ థెరపీలో లోకల్ ఇన్నోవేషన్ కోసం బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో కలసి పనిచేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు.

# ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో వృత్తినిపుణులకు డిమాండ్

- ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రీస్కిల్లింగ్ అవసరం
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్



దావోస్ (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కారణంగా డేటా సైంటిస్టులు, ఏఐ ట్రైనర్లు, ఎథికల్ ఏఐ స్పెషలిస్టులకు డిమాండ్ ఏర్పడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గ్లోబల్ ఎకానమీస్ అండ్ లేబర్ మార్కెట్లపై ఏఐ పరివర్తన ప్రభావం (The Transformative Impact of AI on Global Economies & Labour Markets) అనే అంశంపై దావోస్ ఆల్పైన్ గోల్డ్ హోటల్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరం వైట్ షీల్డ్ ఆర్థిక విభాగం మాజీ చీఫ్ జెన్నీఫర్ బ్లాంకే, గూగుల్ డైరెక్టర్ (గవర్నమెంట్ ఎఫైర్స్) సెలిమ్ ఎడే సంధానకర్తలుగా వ్యవహరించారు. సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఇదే సమయంలో మ్యానుఫ్యాక్చరింగ్, కస్టమర్ సర్వీస్, డేటా ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 25 నుంచి 30శాతం వరకు టాస్కులు ఆటోమేషన్ అవుతాయన్నారు. దీనిప్రభావం ఆయారంగాల్లో పనిచేసే ఉద్యోగులపై ఉంటుందన్నారు. ఏఐ ట్రాన్సర్పేషన్ నేపథ్యంలో రీస్కిల్లింగ్ అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు, కార్పొరేట్లు కలసి పనిచేయాల్సి ఉందన్నారు.

భారత్‌లో ఏఐ సంబంధిత వనరులకు జాతీయ ఏఐ పోర్టల్ రిపోజిటరీగా పనిచేస్తోంది. వ్యక్తులు, సంస్థలు ఏఐలో అవకాశాలను అన్వేషించడానికి ఈ పోర్టల్ సహాయపడుతుంది. డిజిటల్ ఇండియా మిషన్ ద్వారా నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలు భవిష్యత్ ఏఐ శిక్షణకు పునాదిగా నిలుస్తాయి. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి జాతీయ-స్థాయి కార్యక్రమాలు, మీఈఐటీవై, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వశాఖ సంయుక్త ప్రయత్నాలు.. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్‌లో నైపుణ్యం పెంపొందించడానికి దోహదపడతాయి. ఏపీలో ఏఐ విద్య అభివృద్ధికి గూగుల్ సహా ప్రముఖ సంస్థలతో కలసి పనిచేస్తాం. రాష్ట్రంలో తొలి ఏఐ స్కిల్స్ ల్యాబ్‌ని విజయనగరం జిల్లాలోని చీపురుపల్లిలో ఏర్పాటు చేశారు. చీపురుపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు 500 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. 'ఏఐ ఫర్ ఆల్' కార్యక్రమం కింద ఉపాధ్యాయులు శిక్షణ కూడా తీసుకున్నారు. భవిష్యత్ తరం ఏఐ నిపుణులు, పరిశోధకులు, అభ్యాసకులకు శిక్షణనిచ్చేందుకు ఏఐ విశ్వవిద్యాలయాన్ని స్థాపించబోతున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## హైకోర్టు వద్ద టీడీపీ న్యాయ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



- ప్రారంభించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- పాల్గొన్న పలువురు న్యాయవాదులు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా టీడీపీ న్యాయ విభాగం (లీగల్ సెల్) ఆధ్వర్యంలో గురువారం హైకోర్టు వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పారా కిశోర్‌తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వరుసగా మూడో ఏడాది హైకోర్టు వద్ద నిర్వహించిన శిబిరంలో 129 మంది న్యాయవాదులు పాల్గొని రక్తదానం చేశారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా భారీ కేకును కత్తిరించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు.

### సామాజిక సేవలోనూ ముందుండాలి: పోసాని

టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడవచ్చు అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి రక్తదానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ విషయాల్లోనే కాకుండా సామాజిక సేవలోనూ న్యాయవాదులు ముందుడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్, పీపీ ఎం. లక్ష్మీనారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి పారా కిశోర్, కోశాధికారి దాసరి రవీంద్రబాబు, న్యాయవాది చుక్కపల్లి రమేష్, భారీ సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు



## సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిగా నిలిచారు

**- నేతలు, కార్యకర్తలు, అభిమానులకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు**



అమరావతి (చైతన్యరథం): తన పుట్టిన రోజున పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు స్ఫూర్తిగా నిలిచారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. నలుగురుకి ఉపయోగపడేలా మీరు చేసిన వేడుకలు నాకు జీవితాంతం గుర్తుంటాయి. ప్రజాసేవతో నాకు వినూత్న బహుమతి ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు. మీ ప్రార్థనలు, ఆశీస్సులు, ఆశీర్వాదాలు నాకు కొండంత బలాన్ని ఇచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించిన ప్రతిఒక్కరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## యువతకు మార్గదర్శకుడు లోకేష్

**నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాలాద్రి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు**



మంగళగిరి(చైతన్యరథం): ఆధునిక ఆలోచనలతో ముందుకుసాగుతూ యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నాలెడ్జ్ సెంటర్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ జీవితంలో సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. విశిష్టమైన నాయకత్వ లక్షణాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. రాష్ట్రాన్ని సాంకేతికత కేంద్రంగా మార్చేం దుకు డిజిటల్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. యువతను సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దే పలు కార్యక్రమాలను ప్రారంభించి వారికి ఆదర్శంగా నిలి చారు. నాయకుడు అంటే మార్గాన్ని చూపేవాడు కాదు, ఆ మార్గంలో మనల్ని నడిపిం చే వాడు..అందుకు లోకేష్ నాయకత్వమే నిలువుటద్దమని కొనియాడారు. పంచాయ తీరాజ్ మంత్రిగా పనిచేసిన కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. రహదారులు, పరిశుభ్రత, ఇతర మౌలిక అవసరాలను మెరుగు పరిచారని అన్నారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి తమవంతు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ జన్మదిన సందర్భంగా లోకేష్ మరిన్ని విజయాలు ఆకాం క్షిస్తూ.. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## యువతకు ఉద్యోగాల కోసం మంత్రి లోకేష్ నిర్విరామ కృషి

**- యువనేత పుట్టినరోజు వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం మచిలీపట్నంలో రాష్ట్ర గనులు, ఎక్సయిజ్, భూగర్భ వనరుల శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఘనంగా వేడుకలు నిర్వహించారు. నగరంలో పలుచోట్ల కేక్ కట్ చేసి అన్నదానం, పేదలకు దుప్పట్లు, పళ్ళు ఫలహారాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక నాయకుడు నారా లోకేష్ మాత్రమే అన్నారు. యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో నారా లోకేష్ చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. విద్యాశాఖ మంత్రిగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో అనేక మార్పులకు లోకేష్ శ్రీకారం చుట్టారని తెలిపారు. స్టాన్ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకుని, వరల్డ్ బ్యాంక్‌లో పెద్ద ఉద్యోగం వదులుకుని రాష్ట్రం కోసం, ప్రజా సేవ కోసం లోకేష్ రాజకీయాల్లో అడుగు పెట్టారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చిన వ్యక్తి నారా లోకేష్ అన్నారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్న అభినందనీయమన్నారు. పుట్టినరోజు సందర్భంగా యువనేత లోకేష్‌కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. మంత్రి లోకేష్ ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మంత్రి కొల్లు రవీద్ర ఆకాంక్షించారు.

# షెడ్యూల్ ప్రకారమే డయాఫ్రమ్ వాల్

- మూడు కట్టర్ల ద్వారా నిర్మాణం పూర్తికి చర్యలు
- అవసరమైన పునరావాస పనులకు ప్రతిపాదనలు
- ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో మౌలికవసతులు కల్పించాలి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలన



పోలవరం(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను గురువారం జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారన్నారు. ఆ మేరకు అధికారులతో సమన్వయం చేసుకుని ప్రాజెక్టు నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించడం జరిగిం దని తెలిపారు. 2025 నాటికి 41.15 మీటర్లకు పునరావాస పనులు పూర్తి చేసేందుకు ఇటీవల వెయ్యి కోట్లు నిర్వాసితులకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని చెప్పారు. రెండో దశలో 45.72 మీటర్ల ఎత్తుకు పూర్తిచేసేందుకు అవసరమైన పునరావాస పనులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామన్నారు. ఇందుకోసం కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తా మన్నారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టర్ పని ప్రారంభిస్తుందని, మూడో కట్టర్ ఏప్రిల్ నాటికి వస్తుందన్నారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. షెడ్యూల్ ప్రకారమే జనవరిలో డయా ఫ్రమ్ వాల్ పనులు ప్రారంభించామని వెల్లడించారు. గతంలో కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ధ్వంసం చేశారన్నారు. తుగ్లక్ పాలనతో పోలవరం పనులు ఎంతో వెనుకపడ్డాయన్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం వల్ల మరో రూ.వెయ్యి కోట్ల ప్రభుత్వంపై భారం పడిందన్నారు. వాల్ నిర్మాణం సగం పూర్తవగానే ఈసీఆర్ఎఫ్ నిర్మాణ పనులు కూడా మొదలుపెడతామని తెలిపారు. పోలవ రం నిర్వాసితులను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నిర్వాసితులకు న్యాయం చేసి 2027కి పోలవరం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి డయా ఫ్రమ్ వాల్ ప్రాంతంలో జరుగుతున్న పనులు పరిశీలించారు. యంత్రాల పనితీరు గురిం చి బావర్ కంపెనీ ప్రతినిధులు వివరించారు. బెంటో నైట్ మిశ్రమం ప్లాంటును పరిశీ లించారు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరి యల్ పరిశీలించారు. ప్రాజెక్టు సీఈ నరసింహమూర్తి నుంచి వివరాలను తెలుసుకు న్నారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. 2026 జూలై నాటికి నిర్వాసితు లను తరలించడంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో మౌలికవసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాలనీల్లో దేవాలయాలు, శ్మశానాలు నిర్మించలేదనేది తన దృష్టికి వచ్చిందని, వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆర్‌అండ్‌ఆర్‌లో సిబ్బంది ఖాళీలు వెంటనే భర్తీ చేయాలన్నారు. వచ్చే వారం పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చే అవకాశం ఉందని, అప్పటికి అన్ని వివరా లు సిద్ధం చేయాలన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ బకాయిలను ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగానే ఉందన్నారు.

ప్రతినెలా పునరావాస కాలనీల పనుల పురోగతిని కనబరచాలన్నారు. చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రస్తు తం నిర్వశిత కాలనీలలో పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, జలవనరుల శాఖ గౌరవ సలహాదారు ఎం .వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్ట్ సీఈ కె.నరసింహమూర్తి, ఎస్ఈ ఆర్.రామచంద్ర రావు, చింతూరు పీవో అపూర్వ భరత్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ కలపశ్రీ, కేఆర్ పురం ఐటీడీఏ పీవో, కె.రాములనాయక్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.వి.వెంకటరమణ, మెగా కంపెనీ అధికారులు, అంగర సతీష్, మురళీధర్, చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగమణి, ఈఈలు పి.వెంకటరమణ, పి.వెంకటేశ్వరరావు, ఏలూరు భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ముక్కంటి, మాజీ ఏఎంసీ చైర్మన్, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



- ఎన్టీఆర్ భవన్‌లో కేక్ కట్ చేసిన నేతలు
- పాల్గొన్న మంత్రి గొట్టిపాటి, వర్ల రామయ్య

మంగళగిరి(చైతన్యరథం): ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ సలహాదారు ఎం.ఏ. షరీఫ్ పాల్గొన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి నాయకులకు తినిపిం చారు. పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దావోస్ పర్యటనలో నారా లోకేష్ రాష్ట్రం కోసం చేస్తున్న కృషి ఫలించాలి..రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావాలి..రాష్ట్ర యువత భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతర్ల రమేష్, ఏవీ రమణ, కోడూరి అఖిల్‌కుమార్, హసన్‌బాషా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు



- సాధించేందుకు మంత్రి లోకేష్ నిరంతర తపన
- ఓడిన చోటే రికార్డు మెజార్టీతో గెలిచిన చరిత్ర లోకేష్‌ది
- మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో మంత్రి డోలా

సింగరాయకొండ/కందుకూరు (చైతన్యరథం): రాష్ట్రం కోసం, ప్రజల కోసం,యువతకు ఉద్యోగాల కల్పన కోసం రాష్ట్ర విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నిరంతరం పరితపిస్తున్నారని రాష్ట్ర సాంఘి క సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు మంత్రి లోకేష్ పుట్టినరోజు సంద ర్భంగా.. తొలుత సింగరాయ కొండలో కార్యకర్తలతో కలసి మంత్రి డోలా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కందుకూరు లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలసి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం మంత్రి డోలా మాట్లాడు తూ రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించి, యువతకు భారీ సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గోల్డెన్ స్పూన్‌తో పుట్టిన లోకేష్ ప్రజల కోసం ఎండా, వాన లను లెక్కచేయకుండా రాష్ట్రమంతా యువ గళం పేరుతో పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఓడి పోయిన చోటే రికార్డు మెజార్టీతో గెలిచి లోకేష్ చరిత్ర సృష్టించారన్నారు. కార్యకర్త ల సంక్షేమ సారథిగా వారికష్టాల్లో అండగా నిలుస్తున్నారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా ఆశాఖలో విప్లవాత్మక మార్పుల కు శ్రీకారం చుట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి కృషి చేస్తున్నారని తెలిపారు. మరో వైపు దేశ, విదేశాలు తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. లోకేష్‌ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

# కోటి సభ్యత్వం ఘనత లోకేష్‌దే

- పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు
- కూటమిలో చిచ్చుకు వైసీపీ దుష్ప్రచారం
- ఆ పార్టీ నేతలపై అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ, కోటి పైగా సభత్వం తీసుకున్న కార్యకర్తల కుటుంబం తరపున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి, సేవకు లోకేష్ బ్రాండ్ అంబాసిడర్ కాబోతున్నారు. కార్యకర్తల సంక్షేమంతో పాటు మంత్రిగా రాష్ట్రాభివృద్ధికి నిరంతరం చేస్తున్నారు. అటు అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంతో, ఇటు యువ నాయకత్వం లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది. అందుకే పెద్దఎత్తున యువత లోకేష్ ఉన్నత ఆలోచనలకు ఆకర్షితులై టీడీపీ వైపు చూస్తున్నారు. యువగళం పాద యాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకుని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్నారు. గడిచిన ఐదేళ్ల అంధకారంలో ఉన్న ఏపీలో వెలు గులు నింపేందుకు పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు యువనేత చేస్తున్న కృషి ప్రశంసనీయం. గూగుల్, టీసీఎస్‌తో పాటు అనేక కంపెనీలు నేడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయంటే అది లోకేష్‌బాబు కృషి వల్లనే అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఏపీ వైపు పెట్టుబడిదారులు చూడా లంటేనే బయపడే పరిస్థితి ఉంది. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే తమ పరిస్థితి ఏమిటో అని తలుచుకుని ఆందోళన చెందారంటే ఎంత విధ్వంసకర పాలన సాగిందో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కమీషన్లు ఇవ్వకుంటే రాష్ట్రంలో ఉన్న కంపెనీ లను తరిమికొట్టారు. ఏపీకి ఉన్న బ్రాండ్‌ను పాతాళంలోకి నెట్టారు. చలికి భయపడిన అసమర్థులు గత పాలకులు. కనీసం దావోస్ వెళ్లి పెట్టుబడులు తీసుకువచ్చే ప్రయ త్నం కూడా చేయలేదని మండిపడ్డారు. టీడీపీ పార్టీ కుటుంబసభ్యుల అండతో ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో తండ్రికి తగ్గ తనయుడిగా



నారా లోకేష్ ముం దుండి నడిపిస్తున్నారని ప్రశంసించారు. లోకేష్‌కు ఉన్న అపారమైన తెలివితేటలతో 15 సెకండ్లకే ఒక మెంబర్‌షిప్ చేయగలిగాం. రెండు నెలల్లోనే కోటికి పైగా సభ్యత్వం పూర్తి చేశామంటే లోకేష్ సామర్థ్యం ఏంటో అర్థం చేసుకోవాలి. నాడు స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలని కార్మికులు ప్రాధేయపడగా అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్ పరిరక్షిస్తామ ని హామీ ఇచ్చారు. ఆ రోజు చెప్పిన మాటకు కట్టుబడి చంద్రబాబు నాయత్వంలో కేంద్రం నుంచి స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లు తీసుకువచ్చారు. దీంట్లో లోకేష్ పాత్ర చాలా కీలకం. ప్యాకేజ్‌తో పాటు ప్లాంట్‌ను పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపిం చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. గత పాలకులు ప్లాంట్‌లో నష్టాలను చూపించి దాన్ని ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్రపన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టాక కొనఊపిరితో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.1640 కోట్లు కేటాయించి ప్రాణం పోశారు. స్టీల్ ప్లాంట్‌కు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. వైసీపీ నాయకులు పార్టీల మధ్య విభేదాలను సృష్టించి కూటమికి నష్టం చేయాలని చూస్తు న్నారు. అందరూ అప్రమత్తంగా ఉండి కలిసిమెలిసి నడవాలి. సమన్వయంతో చర్చిం చి నిర్ణయాలు తీసుకోవాలి. ఎవరో ఏదో మాట్లాడితే తొందరపడవద్దని సూచించారు. కూటమి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. యువతకు భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేశారు.

## నేతాజీ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో నివాళి



మంగళగిరి(చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవ స్థాపకుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని టీడీపీ కేంద్ర కార్యా లయం లో గురువారం నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ నేతాజీగా ప్రజల హృదయాల్లో నిలిచి పోయిన సుభాష్ చంద్రబోస్ ధైర్యం, కృషి, త్యాగం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఉద్యోగాన్ని వదలిపెట్టి స్వాతంత్ర్యం కోసం కదనరంగంలోకి దూసుకెళ్లిన ఆయన ధైర్యం అందరికీ ఆదర్శనీయ మని కొనియాడారు. ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి బ్రిటిష్ పాలకులను మనదేశం నుంచి తరిమికొట్టడంలో ఆయన తెగువ అనిర్వచనీయమన్నారు. మీ రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అన్న నేతాజీ నినాదం దేశ ప్రజలను ఉర్రూ తలూగిం చిందని గుర్తుచేశారు. సుభాష్ చంద్రబోస్ నడిపించిన ఉద్యమం యువతను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యేందుకు ప్రేరణ కలిగించిందని పేర్కొన్నారు. నేతాజీ ఆశ యాల కోసం ప్రతిఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్లరామయ్య, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ సీని యర్ నాయ కులు ఏవీ రమణ, కోడూరి అఖిల్‌కుమార్, పర్చూరి కృష్ణ, హసన్‌బాషా, ఎస్.పి.సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పరిశ్రమలు..యువతకు ఉద్యోగాలు

- దావోస్ పర్యటనలో చంద్రబాబు సంకల్పం
- రాష్ట్రంలో పెట్టుబడులు బాబు విజన్‌కు నిదర్శనం
- నాడు జగన్ చేసిన పర్యటన విహార యాత్ర
- ఏపీ బ్రాండ్‌ని కుప్పకూల్చి డార్క్ ఏపీగా మార్చారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధికి పరిశ్రమలు తీసుకు రావాలి, వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరగాలన్నదే చంద్రబాబు దావోస్ పర్యటన లక్ష్యమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ విజన్ 2047 అమలు చేయాలని, రాబో యే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపాలన్నదే చంద్రబాబు తపన అని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ దావోస్‌కు పెట్టుబడులకు వెళ్లి చలిగా ఉందని రూం లో "పాస్తా" తినుకుంటూ కూర్చోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు చలిగా ఉందని పాస్తా తింటూ కూర్చోక అంత చలిలో కూడా ప్రతి టెంటుకు వెళ్లి పెట్టుబడిదారులతో పెట్టుబడులను ఆహ్వానించిన విషయాన్ని గుర్తుచేశారు. చంద్రబాబు 2014-19 మధ్య లో సన్ రైజ్ ఏపీగా రాష్ట్రాన్ని ప్రకటించి దేశానికి పరిచయం చేస్తే.. జగన్ ఏపీ బ్రాండ్‌ని కుప్పకూల్చి డార్క్ ఏపీగా మార్చారు. జగన్‌ది ఆనాటి దావోస్ యాత్ర విహార యాత్ర అయితే.. చంద్రబాబుది నేటి దావోస్ యాత్ర ప్రజా జైత్రయాత్ర. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు లోకేష్‌ను వెతుక్కుంటూ రావడం, చంద్రబాబు అపాయింట్ మెంట్ కోసం తిరగడం పారిశ్రామికవేత్తలకు వీరిద్దరిపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోం ది. జగన్ పెట్టుబడుల కోసం దావోస్ వెళ్లినప్పుడు జగన్ ఏపీ ముఖ్యమంత్రి అని ఎవరి నోటా రాలేదు. చంద్రబాబు దావోస్ వెళితే వేనోళ్ల పొగడుతున్నారు. జగన్ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదలిపారిపోవడం జగన్‌పై ఉన్న అపనమ్మకాన్ని తెలియజే స్తోంది. బిల్‌గేట్స్ లాంటి దిగ్గజం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించడం, ఆత్మీయం గా కౌగిలించుకోవడం, ఎంతైనా పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోంది. దీంతో చంద్రబాబు ఖ్యాతిని ఇనుమడింపజేస్తోంది. చంద్రబాబు, లోకేష్ తండ్రి, కొడుకులు అనవసరంగా దావోస్ వెళ్లారని జగన్



మాట్లాడ టం తప్పు.. చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్ర సంక్షేమం కోసమే దావోస్ వెళ్లారు, జగన్‌లా విహార యాత్రకు, లండన్ పర్యటనకు కాదు. జగన్ పరిపాలన అవినీతిమయం, అస్త వ్యస్తం.. వైసీపీ నాయకులు ఇక రాష్ట్రంపై ఆశలు వదలుకోవాల్సిందేనని హితవుపలి కారు. అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు అన్న చందంగా జగన్ రాష్ట్రానికి మేలు చేయక పోగా.. చంద్రబాబు పర్యటనను ప్రశ్నించడం తప్పు, జగన్ కేబినెట్ లోని కోడిగడ్ల మంత్రి అమర్నాథ్ జగన్ దావోస్‌లో చలిగా ఉందని బయటకు రాలేదని చెబితే.. చంద్రబ ాబు దావోస్‌లో 6 డిగ్రీల చలిలో కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం తపించి ప్రతి పెట్టుబడిదారుడిని కలిశారన్నారు. చంద్రబాబును జగన్ విమర్శించడం సూర్యునిపై ఉమ్మేయటమే అవుతుందని హితవుపలికారు. రాబోవు రెండురోజుల్లో మొత్తం సినిమా ఇవ్వబోతున్నాం... వేలాదిమంది బిడ్డలకు ఉద్యోగాలు రాబోతున్నాయి. జగన్ పెట్టుబడు లకు దావోస్ వెళ్లి "పాస్తా" తింటూ కూర్చోవడంతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పరచాలని ఎంతవరకు ఆసక్తి ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రజలు వైసీపీ నాయకులను రాష్ట్రం వైపు కన్నెత్తి కూడా చూడనివ్వరని గ్రహించాలి. అంత చలిలో కూడా తండ్రి, కొడుకులు రాష్ట్రం కోసం తపిస్తుంటే..ఇబ్బందులు పడుతుంటే జగన్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదని హితవుపలికారు.

## లోకేష్ అన్న బాటలో పాట ఆవిష్కరణ

మంగళగిరి(చైతన్యరథం): విద్య, ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్, ఎల్లో సింగం ఆధ్వర్యంలో "రండన్న దండుగా పోదాం...తెలుగోడి పౌరుషాల జెండా నెత్తి..లోకేష్ అన్న బాట లో.." పాట ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు చేతులమీదుగా ఈ పాటను ఆవిష్కరించారు. తెలంగాణ టీడీపీ సాంస్కృతిక విభాగం నాయకులు ఎస్.కె.రాజు రచనలో ఆలపించిన ఈ పాటను ఎల్లో సింగం చీఫ్ ఎడిటర్, నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ సెక్రటరీ వీరమాచినేని సూర్య చౌదరి సమర్పించారు. ఈ కార్య క్రమంలో నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ బండి సురేంద్రబాబు, ఎల్లో సింగం చీఫ్ ఎడిటర్ వీరమాచినేని సూర్య చౌదరి, ఎస్.కె. రాజు, నవీన్, ప్రణీత్, నాగరాజు పాల్గొన్నారు.



# భూమిని మరొకరి పేరుపై ఆన్‌లైన్ చేశారు



- సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేదు
- ప్రజావినతుల్లో బాధితుడి వినతిపత్రం
- గ్రీవెన్స్‌కు తరలివచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి

మంగళగిరి(చైతన్యరథం): తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు గురువా రం టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తారు. శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డిలు అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

– కర్నూలు జిల్లా నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందిన ఈదిగ వీరన్న సమస్యను వివరిస్తూ 1971లో తన తండ్రి కొనుగోలు చేసిన భూమిని సీ. నాగేశ్వరరావు అనే వ్యక్తి అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నాడని ఫిర్యాదు చేశారు. దీనిపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఎటువంటి పరిష్కారం దొరకలేదని వివరించాడు. దయచేసి ఈ అక్రమ ఆన్‌లైన్‌ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– విజయనగరం జిల్లా డెంకాడ మండలం బంటుపల్లి గ్రామంలో తన తండ్రి పొలం కొనుగోలు చేశారని.. తాము విజయవాడలో ఉండి అక్కడి పొలాన్ని కౌలుకు ఇవ్వగా అధికారులు, కబ్జాదారులు కుమ్మక్కై రికార్డుల్లో పేర్లు మార్చారని విజయవాడకు చెందిన గోవిందరావు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– 2018లో నాడు చంద్రబాబు మహిళల మీద ఉన్న గౌరవ అభిమానాలతో పశువైద్యశాలల్లో 6400 మంది డ్వాక్రా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కల్పించారు.. పశు సఖి వర్కర్స్‌గా రైతులకు, డాక్టర్స్‌కు వారధిగా పనిచేస్తున్న తమను గత ప్రభుత్వం తొలగించి తమకు అన్యాయం చేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తమను తిరిగి విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్‌లైన్ చేయమంటే అధికారులు పట్టించుకోవడం లేదని పల్నాడు జిల్లా అచ్చెంపేటకు చెందిన సందేపోగు రాజు వినతి పత్రం అందజేశాడు. తమ భూమిని ఆన్ లైన్ చేసేలా చూడాలని వేడుకున్నారు.

– తాను ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్డ్ అయ్యానని.. తనకు రావాల్సిన బకాయి డబ్బులు ఇవ్వమంటే అధికారులు ఏదోక సాకుతో తిప్పుకుంటున్నారని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన గోనుగుంట్ల పూర్ణచంద్రరావు ఫిర్యాదు చేశాడు. దయచేసి తన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

– 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నాడు 18 సంవత్సరాలు దాటి పెళ్లి కాని అమ్మాయిలకు కూడా పరిహారం ఇస్తామని చెప్పి నేడు పరిహారం ఇవ్వకుండా అధికా రులు తమను ఇబ్బంది పెడుతున్నారని ఏలూరు జిల్లాకు చెందిన పలువురు పోలవరం నిర్వాసితులు తెలిపారు. పరిహారం ఇవ్వడానికి ఉన్న సమస్యను పరిష్కరించి తమకు కూడా నిర్వాసిత పరిహారం అందజేయాలని తల్లవరం గ్రామానికి చెందిన కుంజం విజయలక్ష్మి, ఇరపం లక్ష్మి, కొండ్రుకోటకు చెందిన యండపల్లి పరిమళ కోరారు.



# మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-3 విజేత గుంటూరు జిల్లా జట్టు

- ఉత్కంఠ భరితంగా ఫైనల్ మ్యాచ్
- విజేతలకు బహుమతులు అందజేసిన భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు
- ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష




మంగళగిరి (చైతన్యరథం): ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్, సీజన్-3 పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలిచింది. గుంటూరు వర్సెస్ నెల్లూరు మధ్య గురువారం ఉత్కంత భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట టీడీపీ నాయకులు ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకోని జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు.

గెలుపొందిన విజేతలకు భారత మాజీ క్రికెటర్ అబంటి రాయుడు, ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) కోశాధికారి దండమూడి శ్రీనివాస్, ఏసీఏ అపెక్స్ కమిటీ కౌన్సిల్ మెంబర్ దంతు గౌరు విష్ణు తేజ్, సేల్ కంపెనీ యాజమాని రాఖి గిల్, సక్కు గ్రూపు అధిపతి ధర్మతేజ, ఉషోదయ సంస్థ అధిపతి యుగంధర్‌ల చేతులు మీదగా నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు.

ఫైనల్ మ్యాచ్‌తో క్రికెట్ స్టేడియం సందండిగా మారింది. పోటీలను తిలకించేందుకు యువత, క్రీడాభిమానులు, ప్రజలు, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ నెల 12 వ తేదీ నుంచి 23 తేదీ వరకు పోటీలను అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను అంబటి రాయుడు అభినందించారు. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన గుంటూరు జట్టు నెల్లూరును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 20 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ కు దిగిన గుంటూరు జట్టు 18.4 ఓవర్లలో 161 పరుగులు చేసి నెల్లూరుపై గెలుపొందింది. 48 పరుగులు చేసి 5 వికెట్లు తీసిన మహిప్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నారు.

తృతీయ స్థానం కోసం కడప వర్సెస్ విజయనగరం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు విజయం సాధించింది. 23 బంతుల్లో 50 పరుగులు చేసిన ధృవ కుమార్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. ఈవెంట్ స్పాన్సరర్లుగా సేల్, సక్కు, మార్కోరోస్, ఉషోదయ సంస్థలు వ్యవహరించాయి. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవీ యూట్యూబ్ ఛానల్, వీ డిజిటల్ ద్వారా నిరంతరయంగా ప్రత్యక్ష ప్రసారం చేశారు.

ప్రీమియర్ లీగ్, సీజన్-3 పోటీలలో విజేతగా నిలిచిన గుంటూరు జట్టుకు కొమ్మారెడ్డి కిరణ్ సహకారంతో రూ 3 లక్షలు నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు జట్టుకు రూ. 2 లక్షలు కాట్రగడ్డ మధుసూదన్ రావు, తృతీయ స్థానంలో నిలిచిన కడప జట్టుకు రూ. లక్ష నగదును పల్నాటి నాగేశ్వరరావు, అమిరిశెట్టి సాంబశివరావు సహకారంతో నగదు బహుమతి అందజేశారు. మొదటి మ్యాచ్ నుంచి ఫైనల్ మ్యాచ్ వరకు ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. అలాగే 10 వికెట్లు తీసి 159 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన కె మహిప్ కుమార్ కు రూ. 50 వేలు బత్తుల హరిదాస్, 219 పరుగులుచేసి బెస్ట్ బ్యాట్స్‌మెన్ గా ఎం వాసుదేవరాజుకు రూ 25 వేలు కాసరనేని జస్వంత్, 11 వికెట్లు తీసి బెస్ట్ బౌలర్‌గా నిలిచిన గిరిష్ కు రూ 25 వేలు తాడిపత్రి అజయ్ కుమార్ సహకారంతో నగదు బహుమతులు అందజేశారు. 187 పరుగులు చేసి 4 క్యాచ్‌లు పట్టుకొని బెస్ట్ వికెట్ కీపర్ గా నిలిచిన సోహన్ వర్మకు మాత్రపు జెస్సీ రాజు సహకారంతో రూ 15 వేలు నగదు బహుమతి అందజేశారు. అన్ని మ్యాచ్‌ల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి మంత్రి నారా లోకేష్ సహకారంతో టీ షర్టులు, ప్యాంట్లు అందజేశారు. పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన పలువురు క్రీడాకారులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు బహుకరించారు.

ఈ సందర్భంగా అంబటి రాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం టోర్నమెంట్లను నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఏపీలోనే క్రీడాకారులు ప్రాక్టీస్ చేయడానికి సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రీడాకారులు పోటీల్లో రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. క్రీడాకారులకు అవసరమైన కాన్ఫిడెన్స్‌ను కోచ్‌లు ఇవ్వాలన్నారు. కాన్ఫిడెన్స్ ను మించిన స్కిల్ మరొకటి లేదన్నారు. ప్రాక్టీస్‌కి మ్యాచ్‌కి మధ్య తేడా తెలిసినప్పుడు క్రీడాకారులు విజయవంతం అవుతారన్నారు. రానున్న రోజుల్లో ఏపీ నుంచి ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఆడనున్నారని చెప్పారు. ప్రతి క్రీడాకారుడు ప్రాక్టీస్‌తో పాటు మైండ్ ఫ్రెష్‌గా ఉంచుకోవాలని సూచించారు. ఏపీలో క్రీడా రంగం మరింతగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# యువనేత లోకేష్‌తోనే భావితరాల భవిష్యత్

- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఉద్ఘాటన
- తిరుపతిలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు
- తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు
- అలిపిరిలో ప్రత్యేక పూజలు
- పాల్గొన్న శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే అరణి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

తిరుపతి (చైతన్యరథం): యువనేత, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తోనే భావితరాలకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలుగు యువత రాష్ట్రప్రధాన కార్యదర్శి, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రధాన ప్రాంతాల్లో గురువారం నిర్వహించిన మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల్లో రవినాయుడు పాల్గొని ప్రసంగించారు. అలిపిరిలో శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల మండపం వద్ద తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత ఆధ్వర్యంలో నిర్వహించిన లోకేష్ జన్మదిన వేడుకల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పార్టీశ్రేణులందరితో కలిసి శ్రీవారి పాదాల వద్ద గోవిందనామస్మరణ చేస్తూ 420 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం లోకేష్ పేరుమీద వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా లోకేష్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే మనోస్థైర్యాన్ని ఆయనకు



సిద్ధింపజేయాలని కోరుకుంటూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చే విధంగా విదేశీ పర్యటనలు చేసి అనేక మల్టీనేషనల్ కంపెనీలు, పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకుంటూ యువత భవితకు మంత్రి లోకేష్ భరోసాగా నిలుస్తున్నారన్నారు.

### భారీ బైక్ ర్యాలీ..

నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా అలిపిరి శ్రీ వేంకటేశ్వరస్వామి పాదాల మండపం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో శాప్ ఛైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు. ర్యాలీలో ఆయన కూడా బైకు నడుపుతూ యువతలో ఉత్తేజాన్ని నింపారు. ఎన్టీఆర్ కూడలిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్, తెలుగుయువత జిల్లా, రాష్ట్ర నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, మహిళా విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమంలో రవినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ యువతను అన్నిరంగాల్లోనూ రాణించే విధంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ దిశగా మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.

### రక్తదాన శిబిరం ఏర్పాటు..

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల నేపథ్యంలో తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ వద్ద టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని యూనివర్సిటీ వీసీ ఆచార్య సీహెచ్ అప్పారావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎమ్ భూపతినాయుడు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్, తెలుగుయువత నాయకులతో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. యువకులు పెద్దఎత్తున స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. అనంతరం యూనివర్సిటీ విద్యార్థులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న రవినాయుడు మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సంతోషించదగ్గ విషయమన్నారు.

### రుయా హాస్పిటల్ వద్ద భారీ అన్నదానం..

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తిరుపతిలోని రుయా హాస్పిటల్ వద్ద తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్‌తో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజారంజక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం ప్రజల్లో ఆయనకున్న ఆదరణకు అద్దం పడుతోందన్నారు.

### సత్యనారాయణపురంలో..

తిరుపతిలోని సత్యనారాయణపురంలో తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారిరువురూ ప్రారంభించారు.

### టీడీపీ కార్యాలయంలో..

తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, శాప్ ఛైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రజాప్రయోజనాలకే పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని స్పష్టం చేశారు.





# యువత భవిష్యత్ కోసం మంత్రి లోకేష్ కృషి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు
- మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర యువత భవిష్యత్ కోసం విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఎంతగానో శ్రమిస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకుడు దేవతోటి నాగరాజు అన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ ఆదేశాల మేరకు విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రిలో గర్భిణులకు పండ్లు, నవజాత శిశువులకు జుబ్బాల కిట్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాధే కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ దగ్గుమళ్ల రాధే ఆదేశానుసారం వివిధ వర్గాల నిరుపేదలకు కూడా పండ్లు, కానుకలు అందించారు. ఈ సందర్భంగా దేవతోటి నాగరాజ మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ జన్మదినం రోజున ఈ పంపిణీ కార్యక్రమం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శోభా, ఆర్ఎంఓ శ్రీనివాసరాజు, ఏఆర్ఎం ప్రత్యూష, దివ్యతేజ, జయలక్ష్మి, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీకాంత్, బీజేపీ నాయకుడు బొబ్బిలి లీలాకుమార్, టీడీపీ నాయకుడు అల్లం సంహాచలం, జనసేన పార్టీ వీర మహిళ మద్దాల సంగీత, తెలుగు యువత యువనాయకుడు బత్తుల దుర్గారావు, మఠం శివరామకృష్ణ, ఫ్రూట్ మార్కెట్ ఆర్‌కే, మాతంగా ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సీఎస్ నివాళులు

అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ సుభాష్ చంద్ర బోస్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. మాతృభూమిని దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయడానికి ఆనాటి అత్యున్నత సర్వీసైన ఐసీఎస్ ను తృణప్రాయంగా త్యజించిన త్యాగధనుడు నేతాజీ అని సీఎస్ కొనియాడారు. ఆనాడు భారతీయులను బానిసలుగా చూస్తున్న ఆంగ్లేయులను మన దేశం నుండి తరిమివేయాలనే లక్ష్యంతో సాయుధ పోరాటమే శరణ్యమని భావించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ అన్నారు. ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి విదేశాల్లోని భారతీయుల సహకారంతో ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా వీరోచిత పోరాటం చేసిన గొప్ప యోధుడు సుభాష్ చంద్ర బోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, తదితరులు పాల్గొన్నారు.



# యువగళం పాదయాత్ర ఏపీలోనే సరికొత్త అధ్యాయం



విశాఖపట్నం (చైతన్యరథం): యువగళం పాదయాత్రతో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఏపీలో సరికొత్త అధ్యాయం సృష్టించారని ఏపీ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్‌లు అభిప్రాయపడ్డారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో గురువారం వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో ఐటీ, మానవవనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పెట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారిద్దరూ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా లోకేష్ పాదయాత్ర చేస్తూ ఈ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువ నేత లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలకు కూడా దూరంగా ఉండి రాష్ట్రాభివృద్ధి కోసం దావోస్ వెళ్లిన చిత్తశుద్ధి లోకేష్‌దంటూ కొనియాడారు. ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేని తనలాంటి సాధారణ వ్యక్తికి గొప్ప అవకాశమిచ్చి వీఎంఆర్‌డీఏ చైర్మన్ బాధ్యతలు అప్పగించారని లోకేష్‌కు ఎం వి ప్రణవ్ గోపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు, యువత ఇలా సుమారు 400మంది వరకు రక్తదానం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మహిళలకు ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఉచిత దంత వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం 100 కేజీల భారీ కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జి, ఉత్తర ఎం ఎల్ ఏ విష్ణు కుమార్ రాజు కుమార్తె శ్యామల దీపికా, కూటమి పార్టీల నేతలు బుడుమూరి గోవింద్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న లోకేష్



పలాస (చైతన్యరథం): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలాస టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష మహాత్మ జ్యోతీరావు పూలే మత్స్యకార గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారివద్ద నుంచి పూల బొకేలు, పూలదండలు కాకుండా పెన్నులు, నోటు పుస్తకాలు తీసుకురావాలని సూచించడం జరిగిందని, అభిమానులు ఎంతో ప్రేమతో ఇచ్చిన పుస్తకాలు, పెన్నులను పేద విద్యార్థులకు ఈరోజు పంచిపెట్టడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి యువనేత నారా లోకేష్ నాయకత్వం చాలా అవసరమని, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న లోకేష్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని గౌతు శిరీష కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ జోగి రాజేశ్వరి, మండల టీడీపీ వైస్ ప్రెసిడెంట్ అరసవెల్లి ఉమామహేశ్వరరావు, మెట్టూరు ఎంపీటీసీ కొండప్ప సురేఖ, మండల మహిళా సామాఖ్య కోశాధికారి నక్కా చంద్రకళ, గ్రామ టీడీపీ అధ్యక్షులు సూరాడ లోకనాదం, బ్రైపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు తెప్పల చాణుఖ్య, బ్రైపల్లి అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బొంపల్లి శివ, అక్కుపల్లి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కాస చలపతి, వంక తిరుపతి, అప్పారావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతు సంక్షేమమే మా లక్ష్యం : బగ్గు రమణమూర్తి



శ్రీకాకుళం (చైతన్యరథం): రైతులు, పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్య మని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. లింగాలవలసలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేసేందుకు పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెలు పెంపకాలను ప్రోత్సహిస్తోందన్నారు. రాయితీపై మినీ గోకులాలు ఏర్పాటు చేసిందన్నారు. గొర్రెలు పెంపకం, కోళ్ల పెంపకం రైతులకు ప్రోత్సాహకాలు ఇస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జేడీ కె.రాజగోపాలరావు, డీడీ వి.జయరాజ్, డీఎల్‌డీవో డీడీ సత్యప్రకాష్, జలుమూరు, అచ్యుతాపురం పశు వైద్యాధికారులు ఎం.దీప్తి, పి.సంతోష్, టీడీపీ నాయకులు వెలమల రాజేంద్రనాయుడు, బగ్గు గోవిందరావు, దుంగ స్వామిబాబు, రామచంద్రరావు పాల్గొన్నారు.

బ్యానర్లపై ఎమ్మెల్యే ఫోటో ఏదీ?

పశు వైద్య శిబిరాల నిర్వహణకు సంబంధించి ఏర్పాటుచేసిన బ్యానర్లపై ఎమ్మెల్యే ఫొటో ముద్రించ కుండా పశు సంవర్ధక శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించారని టీడీపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లింగాలవలసలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన బ్యానర్లపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఫొటో లేకపోవడంతో కార్యకర్తల్లో కలకలం రేపింది. ఇది ప్రొటోకాల్ ఉల్లంఘనేనవారన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్స్ పంపిణీ



కురుపాం (చైతన్యరథం): నియోజకవర్గం కొమరాడ మండలం మాదలింగి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన టీడీపీ జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినం కార్యక్రమంలో కేక్ కట్ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్రదేవ్, కురుపాం మండల నాయకులు, కొమరాడ మండల నాయకులు కార్యకర్తలు. అనంతరం మాదలింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజున... ఎమ్మెల్యే రక్తదానం



విజయనగరం (చైతన్యరథం): జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పైడితల్లి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



పార్వతీపురం (చైతన్యరథం): కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే గుమ్మలక్ష్మీపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు అందజేశారు. టీడీపీ భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ అని, ఆయన మంచి రాజకీయ భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాసేవకై పరితపించే గొప్ప నాయకుడు లోకేష్

పాడేరు (చైతన్యరథం): నవతరం రాజకీయాలకు నాంది పలికిన యువతరం నాయకుడు మన లోకేష్ అని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కొనియాడారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... నిస్వార్థ ప్రజా సేవకుడు, అను నిత్యం ప్రజాసేవకై పరితపించే గొప్ప నాయకుడు లోకేష్ అని... ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కిడారి శ్రావణ్ కుమార్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, అందిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మురళి సాగర్, కర్జా అచ్చిబాబు,మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరాజు, ధర్మ తదితరులు పాల్గొన్నారు



## పాలకొల్లులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

● రక్తదాన శిబిరం దివ్యాంగులు, వృద్ధులు, నిరుపేదలకు బియ్యం, దుస్తుల పంపిణీ



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు పాలకొల్లులో ఘనంగా నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు తన తండ్రి పేరిట ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిపిన ఈ వేడుకల్లో రక్తదాన శిబిరంతోపాటు దివ్యాంగులు, వృద్ధులకు బియ్యం, దుప్పట్లను పంపిణీ చేశారు. స్థానిక క్లాత్ యారన్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన టిడిపి ,జనసేన ,బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా 104వ రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా దివ్యాంగులు, వృద్ధులను ఆదుకునేలా సేవా కార్యక్రమాలు జరపడం అభినందనీయమన్నారు. మంత్రి రామానాయుడు స్వగ్రామైన ఆగర్తిపాలెం గ్రామంలోను వృద్ధులు, వితంతువులకు బియ్యం, దుస్తులు అందజేశారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ.. 90 రోజుల్లో కోటి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు సాధించి దేశంలోనే పార్టీ గుర్తింపు పొందిందంటే నారా లోకేష్ ఘనత అన్నారు.గతంలో జరిగిన రాక్షస, నియంతృత్వ, నిరంకుశ ఆటంకాలు, అవరోధాలు అక్రమ కేసులను ఎదుర్కొంటూ లోకేష్ సుదీర్ఘ 3132 కిలోమీటర్లు జరిపిన యువగళం పాదయాత్ర ప్రతి ఒక్కరిలో స్ఫూర్తినింపిందని అన్నారు.ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు కుమారునిగా, బాలకృష్ణ అల్లుడుగా కాకుండా యూఎస్ఏ స్టోన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన ఉన్నత విద్యావంతునిగా రాజకీయాల్లో స్వసక్తితో రాణిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు.టిడిపి కార్యకర్తలకు అండగా సభ్యత్వ నమోదుతో రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించిన ఘనత లోకేష్ కే దక్కిందన్నారు.యువతకు స్ఫూర్తిగా నిలిచిన యువ నాయకులు నారా లోకేష్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఒక వైపు పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రిగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వములో విశేష కృషి చేస్తున్న నారా లోకేష్‌కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తున్నామని అన్నారు. డీఎస్సీ ద్వారా 16,500 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపుగా ఉపాధ్యాయులు నియమిస్తామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలను యువతకు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులకు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం కోసం నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.ఆ భగవంతుడు వారికి అన్నింటా ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు.

## పసలపూడిలో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు



మండపేట (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం మండపేట నియోజకవర్గం, పసలపూడి గ్రామంలో టీడీపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. పసలపూడి శివారు జి.వి.ఎం.ఆర్ కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో తొలుత నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సంధర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్‌ను ఎమ్మెల్యే వేగుళ్ళ చేతులమీదిగా ప్రారంభించారు. ఈ బ్లడ్ బ్యాంక్ లో 70 మంది రక్తం దానం చేశారు. రక్తం దానం చేసినవారందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి.చౌదరిలు మెమొంటోలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాలదొర, అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.ఆర్.కె.పరమహంస, మాజీ డి.సి.ఎం.ఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, మాజీ జెడ్.పి.టి.సి కర్రి వెంకట రామకృష్ణా రెడ్డి, రామచంద్రాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకన్నబాబు, పసలపూడీ గ్రామశాఖ అధ్యక్షులు మల్లిడి సూర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసలపూడి శ్రీనివాసరావు, సత్తి వెంకట కృష్ణారెడ్డి, బొడబళ్ళ అప్పలస్వామి, పడాల గంగిబాబు, నల్లమిల్లి సతీష్ రెడ్డి, కొవ్వూరి వేణుగోపాల్ రెడ్డి, నల్లమిల్లి అమ్మిరెడ్డి, నల్లమిల్లి అనిల్ రెడ్డి, పోతంశెట్టి వీరవెంకట సత్యనారాయణరెడ్డి, నల్లమిల్లి గౌతమ్ రెడ్డి, చుండ్రు వీర్రాజు, ఉండవిల్లి రాంబాబు, దేవు శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం అందరూ కృషి చేయాలి

● జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు




జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అబ్జర్వర్ గా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికలకు బూత్ ఇన్‌ఛార్జ్‌లను నియమించి వారికి బాధ్యతల అప్పగించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ... ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించినట్టయితే మీ సమస్యల పరిష్కారం కోసం అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... రాజశేఖర్ గెలుపుకు మన నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు వేసి ఆయన విజయానికి సహకరించాలని అన్నారు. ఎమ్మెల్సీ చిరంజీవి రావు మాట్లాడుతూ... ఓట్లు వేసే విధానాన్ని సమూలంగా వివరించి రాజశేఖర్ విజయానికి మీరందరూ కృషిచేసి జ్యోతుల నెహ్రూ సూచించిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... నియోజకవర్గంలో కష్టపడి ఎమ్మెల్సీ ఓట్లు జాయిన్ చేసిన మీరు ఎమ్మెల్సీ ఓటర్లు అందరినీ కూడా ప్రత్యక్షంగా కలిసి ఓట్లు అభ్యర్థించాలని అన్నారు. రాజశేఖర్ గెలుపు మన అందరి గెలుపు అని ఆయన గెలుపుకి మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కోర్పు పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, అడబాల భాస్కరరావు, బస్వా చినబాబు, ఉంగరాల రాము, కందుల చిట్టిబాబు, కన్నబాబు, బిజెపి ఇన్చార్జ్ దాట్ల కృష్ణ వర్మ, పాతం శెట్టి మురళీకృష్ణ, జంపన సీతారామచంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ కేశినేని శివనాథ్ ఔదార్యం

● తన సొంత నిధులతో 145 ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా పరికాలు అందజేత



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తన సొంత నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం విజయవాడలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్‌లో క్రీడా వికాసం పేరుతో స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన ఎంపి కేశినేని శివనాథ్ పశ్చిమ నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలకి పలు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులతో కూడిన కిట్స్‌ను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలల మైదనాలు అభివృద్ధి చేయించి లాంగ్ జంప్‌కు అనువుగా మైదనాలను సిద్ధం చేయించారు. ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ అందించడం పట్ల ఎంపి కేశినేని శివనాథ్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు గాంధీ మున్సిపల్ హైస్కూల్ చదువుకుని తెలుగుఖ్యాతి, కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు కూడా బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ స్వశక్తితో ఎదిగారని, విద్యా వ్యవస్థల సమూల మార్పులు తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థులు ఎంత ఎదిగినా ఒదిగి వుండటం నేర్చుకోవాలని శివనాథ్ సూచించారు.

## రాష్ట్ర దశ దిశా మార్చేందుకు మంత్రి నారా లోకేష్ కృషి

గన్నవరం (చైతన్యరథం): టీడీపీ క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 42 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ జీవిత కాలం సభ్యత్వంను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నమోదు చేయించుకున్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదులో మొదటి స్థానం నిలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీస్తు పూర్వం క్రీస్తుశకం లాగా యువగళం ముందు.. యువగళం తర్వాత అన్నట్లు నారా లోకేష్ పాదయాత్ర సాగిందన్నారు. వేల కిలో మీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారని, లోకేష్ పాదయాత్ర గన్నవరం చేరుకున్నప్పుడు ఆయన సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. పుట్టిన రోజు నాడు కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం దావోస్‌లో పర్యటిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర దశ దిశా మార్చేందుకు కృషి చేస్తూ ఆ దిశాగా లోకేష్ పని చేస్తున్నారని అన్నారు.



## తాళ్లపూడిలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

తాళ్లపూడి: టీడీపీ యువనాయకుడు, ఐటీ మంత్రి నారాలోకేష్ పుట్టిన రోజు పురస్కరించుకుని తాళ్లపూడి మండల టీడీపీ యువగళం నాయకులు గురువారం రక్తదానం చేశారు. కొవ్వూరులో జరిగిన లోకేష్ పుట్టినరోజు కార్యక్రమానికి హాజరయ్యారు. యువనేతపై ఉన్న అభిమానాన్ని చాటుతూ రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నామని యువగళం నాయకులు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఈ రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరా వెల్లడించారు. రక్తదానం చేసినవారిలో కాకర్ల సత్యేంద్ర, గణపతి, ఐనాలగోపి, అన్నమరెడ్డి సత్తిబాబు కాకర్ల ఆదిత్య, అనపర్తి ప్రసాద్, ఆర్. దుర్గారావు, ఎం. శ్రీనివాసరావు, ఎన్. సురేంద్ర తదితరులు ఉన్నారు..

## నాయకత్వానికి మానవత్వం అద్దిన మార్గదర్శి మంత్రి లోకేష్

●విద్యార్థులకు పుస్తకాల పంపిణీతో పాటు అన్నదానం చేసిన జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాజకీయ నాయకత్వానికి మానవతా దృక్పథాన్ని అద్ది అందరి మన్ననలు అందుకుంటున్న అరుదైన నాయకుడు మంత్రి లోకేష్ అని కితాబిచ్చారు ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. విద్యారంగం, యువతపై ఆయనకు ఉన్న ప్రత్యేక అభిమానం, పట్టింపు రేపటి ఆంధ్రప్రదేశ్ మరింత ఉజ్వలంగా ఉండేందుకు బాటలు వేయనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి సమీపంలోని సెయింట్ ఆన్స్ ఉషోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు చీఫ్ విప్ జీవీ స్వయంగా భోజనాలు వడ్డించారు. అనంతరం మాట్లాడిన ఆయన నాయకుడిగా ఎంత ఎదిగినా అవసరంలో ఉన్నవారి విషయంలో మానవత్వంతో స్పందించి సాయం చేయడంలో ఉన్న తృప్తిని లోకేష్‌ను చూసే నేర్చుకుంటున్నామని అన్నారు. ఇటు ప్రజలకు, అటు కార్యకర్తలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు తమలో కొత్తస్ఫూర్తిని నింపుతూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే గళ్ళామాధవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే గళ్ళా మాధవి తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో లోకేష్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... కార్యకర్తల సంక్షేమ నిధిని స్థాపించి, ఎంతోమంది కార్యకర్తల కుటుంబాల్ని ఆర్థికంగా ఆదుకొని, యువగళం పేరుతో వేలాది కిలో మీటర్లు నడిచి, లక్షలాది మంది ప్రజల సమస్యలను విని, మంత్రి హోదాలో నేడు సమస్యల పరిష్కారానికి నారా లోకేష్ ఎంతో కృషి చేశారని, నేడు ఆయన జన్మదినం అయిన కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొని రావాలని, దావోస్‌లో అనేక సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ, అనుక్షణం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... తెలుగువారి అభివృద్ధికి పురోభివృద్ధికి బాటలు వేసే చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్న లోకేష్‌కి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఐటీ రంగమే కాకుండా విద్యా రంగంలోనూ అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేసుకొని ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలూ కృషి చేస్తూ భావితరాలకు ఆశాజ్యోతిగా అదేవిధంగా కార్యకర్తలకు అండగా ఉన్నటువంటి లోకేష్ మరిన్ని పదవులు అలంకరించాలని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మ్యాని, కనపర్తి శ్రీనివాస్, కసుకుర్తి హనుమంతురావు, అబ్దుల్ రహీం, కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, తెలుకుట్ల హనుమాయమ్మ, రావిపాటి సాయి కృష్ణ, దాసరి జ్యోతి, యాకోబు, చంద్రగిరిబాబు, పోపురి నరేంద్ర, లాల్ వజీర్, కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ : ఎమ్మెల్యే నజీర్



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకుడు లోకేష్ అని టీడీపీ ఎమ్మెల్యే నసీర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధిలో లోకేష్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కష్టాల్లో ఉన్న పార్టీని, నాయకులు, కార్యకర్తలకు యువగళం పాదయాత్రతో వెన్నంటే ఉన్న నాయకులు లోకేష్ అని కొనియాడారు. రాష్ట్రం కోసం దేశ విదేశాల్లో లోకేష్ ఎంతో కష్ట పడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో లోకేష్ కష్టానికి రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర సంక్షేమం కోసం దావోస్‌లో జరుగుతున్న సదస్సులో పాల్గొన్న నారా లోకేష్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేగల ప్రభాకర్ మరియు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ ప్రారంభించారు. ముందుగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రక్తదాన శిభిరంలో సుమారు 150 మంది యువత రక్తదానం చేశారు.

## యువతరానికి స్ఫూర్తి నారా లోకేష్ : రావిపాటి సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం): విద్యావ్యవస్థలో నవీన మార్పులతో కోటి మంది సభ్యత్వాలతో నవశకానికి నాందిగా యువతరానికి స్ఫూర్తిగా యువనేత నారా లోకేష్ నిలిచారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కొనియాడారు. యువనేత మానవ వనరులు, విద్య, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం, గుంటూరు, బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ అందుల వసతి గృహంలో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నదానం చేపట్టారు. అనంతరం రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలలో అడుగులు వేసిన నారా లోకేష్ రాజకీయాలలో తనదైన మార్కుతో ముందుకు సాగుతూ యువగళ సారధిగా గత రాక్షస నియంత పైన పోరాడి నవశఖానికి నాంది పలుకుతూ విద్యావ్యవస్థలో నవీన మార్పులతో యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన వైనం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రానున్న రోజుల్లో నారా లోకేష్ గారు దేశం గర్వించదగ్గ గొప్ప నేతగా ఎదగాలని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా పేదప్రజల పెన్నిధిగా తిరుగులేని నేతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,కార్యనిర్వాహక కార్యదర్శులు వేమా విజయ్ కాంత్, మన్నెం శ్రీనివాస్ రావు,గుంటూరు పశ్చిమ ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్, షేక్ ఇలియాజ్ , ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, గుంటూరు పశ్చిమ వాణిజ్య విభాగం అధ్యక్షులు తల్లం చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జునరావు, తూర్పు తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ, బుల్లా కుమార్ బాబు, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవతరం నాయకుడు నారా లోకేష్ : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గుంటూరులో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ప్రత్యేకంగా రూపొందించిన కేక్‌ను మన్నవ మోహనకృష్ణ కట్ చేసి యువనేత నారా లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... యువనేత నారా లోకేష్ తన రాజకీయ ప్రస్థానంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడం గర్వంగా ఉందని... తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేష్ రాజకీయాల్లో రాణిస్తున్నారని, పార్టీలో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించిన లోకేష్ అభినందనీయుడుని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీ స్థాపించి ఆరు నెలలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని, నేడు నారా లోకేష్ సారథ్యంలో కేవలం 85 రోజులలో కోటికి పైగా సభ్యత్వాలు చేసి మరో చరిత్ర సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మీద నమ్మకం ఉంచి కోటి సభ్యత్వాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. నారా లోకేష్ నాయకత్వం మీద ప్రజల్లో ఉన్న విశ్వాసంకు సభ్యత్వ నమోదు కోటి దాటడం నిదర్శనం అని అన్నారు. సభ్యత్వం ద్వారా వచ్చే పది వేల రూపాయలు మట్టి ఖర్చులు, ప్రమాద బీమా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచిన నారా లోకేష్‌కు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్‌కు దక్కుతుందని, ఆర్థికంగా ఇబ్బందిపడిన కార్యకర్తల కుటుంబాలకు విద్యా, వైద్యం కోసం ఆదుకొంటున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని మోహనకృష్ణ పేర్కొన్నారు. తన నాయకత్వంలో యువత కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలు, సమాజ శ్రేయస్సు కోసం చేపట్టిన సంస్కరణలతో ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రశంసించారు. పాదయాత్రలో ప్రజల కష్టాలు స్వయంగా చూసిన లోకేష్ వాటిని విస్మరించకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై తన చిత్తశుద్ధిని చాటుకుంటున్నారన్నారు.

## రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే నారా లోకేష్ ఆశయం

గుంటూరు (చైతన్యరథం): గురువారం మానవ వనరులు, విద్య, ఐటి మరియు ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా నగరంలోని 55వ డివిజన్ అధ్యక్షులు మేకపోతుల సోమశేఖర్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన నెహ్రూనగర్, బుచ్చయ్య తోటలోని నగర పాలక మున్సిపల్ హైస్కూల్‌లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు మిఠాయులు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడమే ఆశయంగా లోకేష్ కష్టపడుతున్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి.. సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్ అని వేములకొండ శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున మెగా రక్తదాన శిబిరాలు

**●అన్ని మండలాల్లో రక్తదానం చేసిన 534 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**



మంగళగిరి (చైతన్యరథం): ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం అన్ని మండలాల్లో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్టీఆర్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో అన్ని మండలాల్లో కలిపి 534 మంది రక్తదానం చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 94 మంది రక్తదానం చేశారు. తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను టౌన్ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ప్రారంభించగా 70 మంది రక్తదానం చేశారు. దుగ్గిరాల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంను మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత ప్రారంభించగా 86 మంది రక్తదానం చేశారు. మంగళగిరి పట్టణం, రూరల్ కలిపి మంగళగిరి పట్టణంలోని మయూరి టెక్ పార్క్ ఎదురుగా మీయామీ కేఫ్ పక్కన ఉన్న గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంను ఎమ్మెల్సీ పంచుమర్తు అనురాధ ప్రారంభించగా ఈ శిబిరంలో 284 మంది రక్తదానం చేశారు. పంచుమర్తి అనురాధ ముందుగా మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ... ఒక వ్యక్తిచేసే రక్తదానం మరొవ్యక్తికి ప్రాణదానం చేస్తుందని అన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చి, గెలుపు బాట వేసుకున్న గొప్ప నాయకుడు నారా లోకేష్ అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాథ అన్నారు. నేడు మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ అభిమానులు స్వచ్ఛందంగా ఆయన బర్త్ డే వేడుకల్లో పాల్గొని రక్తదానం చేశారు. విద్యార్థిగా ఉన్నత చదువులు అభ్యసించడం, హెరిటేజ్ ఫుడ్స్‌లో డైరెక్టర్‌గా పనిచేయడం, అనంతరం ప్రజల కోసం పనిచేయడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం, కార్యకర్తల ప్రమాద బీమా రూ. 5 లక్షలు ఏర్పాటు చేయడం వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను లోకేష్ రూపొందించడం జరిగిందన్నారు.

అదే సందర్భంలో గతంలో పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా రాష్ట్రంలో 23 వేల కి.మీ మేర గ్రామీణ రహదారులను తీర్చిదిద్దడం, ఎల్ ఈ డీ బల్బులు వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్‌దేనని ఆమె అన్నారు. ఎక్కడా చెక్కుచెదరని విశ్వాసంతో మంగళగిరి ప్రజలకు 27 రకాల సేవలను అందిస్తూ వారికి అనునిత్యం అందుబాటులో ఉంటూ, అన్న క్యాంటీన్ లతో సహా వైద్య, విద్య, ఉపాధి కల్పనలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను వ్యక్తిగతంగానూ కలుస్తూ, నేడు మంగళగిరి ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంటూ 91 వేల ఓట్ల మెజార్టీతో ఓడిన చోటే గెలిచి నిలబడిన చరిత్ర మంత్రి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతోందన్నారు. 3,132 కి.మీ మేర సుదీర్ఘంగా సాగిన యువగళం పాదయాత్రతో పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పునరుత్తేజం తీసుకురావడంలో ఆయన పాత్ర మరువలేనిది. అలాగే యువగళం యాత్ర ద్వారా సామాన్యుడి నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి 2024 మేనిఫెస్టోలో వాటిని పొందుపర్చిన గొప్ప మానవతావాది లోకేష్ అన్నారు. నేడు కువైట్ నుంచి ఎంతో మంది రాష్ట్రానికి చెందిన కార్మికులు ఇబ్బందులు పడుతూ, వీడియోలు రిలీజ్ చేస్తే, వాటితో సంబంధం లేకపోయినా వ్యక్తిగతంగా స్పందించి, పరిష్కరించిన గొప్ప హృదయం ఆయన సొంతమన్నారు. గెలిచిన నాటి నుంచి ప్రజల నుంచి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తూ.. అదే సమయంలో ప్రభుత్వంలో ఐటీ, విద్యా శాఖ మంత్రి ఎన్నో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టడం, మరో రాష్ట్రాన్ని ఐటీ హాబ్ గా మార్చాలనే ఆలోచనతో ఆయన పనిచేస్తున్నారు. నేడు తండ్రి బాటలోనే నడుస్తూ రాష్ట్రాభ్యున్నతే లక్ష్యంగా దావోస్ పర్యటనకు వెళ్లడం.. పెట్టుబడులను ఆకర్షించేందుకు దావోస్ లో ఎన్నో కి.మీ మేర నడుస్తూ పెట్టుబడులను సాధించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలతో, తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకోవడం చూస్తే, మా అందరికీ ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. 40 సంవత్సరాల తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా రెపరెపలాడించడంతో పాటు నేడు మంగళగిరిని రాష్ట్రానికి అభివృద్ధి మోడల్ గా తీర్చిదిద్దడం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేడు మంగళగిరి ప్రజలు మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం, బ్లడ్ డోనేషన్ క్యాంప్‌ల ద్వారా రక్తదానం చేయడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం చూస్తుంటే మా అందరికీ ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు ఏ విషయంలోనూ వెనుకడుగు వేయకుండా ముందుకు సాగుతున్న ఆయన ఇదే తరహాలో భవిష్యత్తులో ప్రజల కోసం మరింత కష్టపడి, ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ పౌరుషం.. చంద్రబాబు రాజకీయ చతురతతో ముందుకు సాగుతున్న లోకేష్

**●లోకేష్ ఫేస్ మాస్క్ లతో యువత నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో బుల్లెట్ నడిపి శ్రేణుల్ని ఉత్సాహపరిచిన పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగువారి ఆరాధ్యదైవం స్వర్గీయ ఎన్టీఆర్ పౌరుషం, రాజకీయ చతురుత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గుణగణాలు పుణికిపుచ్చుకున్న యువనేత నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలుసేవా కార్యక్రమాలు చేపట్టామని, అలానే సర్వమత ప్రార్థనలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలు చేశామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులు, శ్రేణుల సమక్షంలో లోకేష్ పుట్టినరోజు కేక్ కట్ చేసిన అనంతరం పుల్లారావు మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2024 ఎన్నికల్లో కూటమిపార్టీలు ప్రభంజనం సృష్టించాయని, 93శాతం సీట్లు సాధించడం వెనుక యువగళం పాదయాత్ర ప్రభావం ఎంతో ఉందని పుల్లారావు చెప్పారు. అరాచక ప్రభుత్వ దుర్మార్గాలను ప్రతిఘటిస్తూ, అన్నివర్గాల ప్రజల్ని యువగళం యాత్రతో లోకేశ్ ఏకం చేశారని మాజీమంత్రి స్పష్టంచేశారు. అలానే దేశంలో ఏ రాజకీయపార్టీకి లేని విధంగా టీడీపీ సభ్యత్వాలు కోటికి చేరడం వెనుక లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. కోటి సభ్యత్వాలతో ఏ పార్టీకి లేని జనాదరణ టీడీపీకి సొంతమైందన్నారు. 2014లో పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా 25వేల కిలోమీటర్ల సీసీరోడ్ల నిర్మాణంతో గ్రామాల రూపురేఖలు మార్చిన లోకేష్, తాజా ప్రభుత్వంలో, విద్యాశాఖమంత్రిగా తనదైన పనితీరు ప్రదర్శిస్తున్నారన్నారు. దావోస్ వేదికగా ప్రపంచంలోని పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ, రాష్ట్రాభివృద్ధి కోసం, యువత ఉపాధికోసం లోకేష్ పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు.

గత పాలకుల అవినీతి, అరాచకాలతో రాష్ట్రం వైపు చూడటానికి సంకోచిస్తున్న పారిశ్రామికవేత్తల్లో కొత్తవిశ్వాసం, నమ్మకం కలిగించేందుకు లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నాడని పుల్లారావు చెప్పారు. నాడు చంద్రబాబు ఐటీ రంగానికి పెద్దపీట వేస్తే, నేడు లోకేష్ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. చంద్రబాబు సలహాలు, సూచనలు పాటిస్తూ ఆయన అడుగుజాడల్లో తండ్రికి తగ్గ తనయుడుగా లోకేష్ రాజకీయ ప్రస్థానం సాగుతోందన్నారు. లోకేష్ జన్మదినం సందర్భంగా కూటమిపార్టీల శ్రేణులు నిర్వహించిన భారీ ద్విచక్రవాహన ర్యాలీలో మాజీమంత్రి స్వయంగా బుల్లెట్ నడిపి యువతను ఉత్సాహపరిచారు. ర్యాలీలో పాల్గొన్న యువత లోకేశ్ ఫేస్ మాస్క్ లు ధరించి జై తెలుగుదేశం... జై లోకేష్.. జై చంద్రబాబు... జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రమేష్, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దె తనయుడి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ సెంటర్ 17వ డివిజన్ రాణిగారి తోట డౌన్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో అన్న నందమూరి తారక రామారావు విగ్రహ్ వద్ద, తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పోలు శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌కు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఫ్రూట్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్ తనయుడు యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఎస్ కే. నాగూర్ కేక్ కట్ చేయగా... పేదలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న లోకేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



# చెస్ విజేతలకు నగదు బహుమతి ప్రదానం చేసిన ఎంపి కేశినేని శివనాథ్

విజయవాడ (చైతన్యరథం): గన్నవరం మండలం ముస్తాబాదకు చెందిన ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బొబ్బా రత్నారావు మెమోరియల్ చెస్ టోర్నమెంట్‌లో గెలిచిన విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ నగదు బహుమతులు అందజేశారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో చెస్ అంతర్జాతీయ కోచ్ వీఆర్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ విజేతలు గురువారం కలిశారు. విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ మొత్తం రూ.1,12,000 నగదు బహుమతులు అందజేశారు. ఈ చెస్ టోర్నమెంట్ లో చిరాగ్ కొమ్మినేని విజేతగా నిలిచారు. సెకండ్ విన్నర్ శౌర్య కొండూరు, థర్డ్ విన్నర్ గా హర్షిత సాయి గెలిచారు. మొదటి తరగతి చదివే విద్యార్థులు రాఘ్విక్ యెర్నేని ప్రథమ బహుమతి, కెవల్ జైన్ ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి సహస్ర కొల్లి గెలిచారు.



మొదటి తరగతి నుంచి ఏడవ తరగతి నిర్వహించిన ఈ పోటీల్లో తరగతి వారీగా గెలిచిన విద్యార్థులకు మొదటి,ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బొబ్బా శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ ఎన్.సుజాతల తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధి కోసం అనునిత్యం శ్రమిస్తున్న నారా లోకేష్

గుంటూరులోని లాడ్జి సెంటర్‌లో సమాచార సాంకేతికశాఖ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలలో పొలిట్‌బ్యూరో సభ్యులు, వేమూరు నియోజకవర్గం శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, రాష్ట్ర లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ అనునిత్యం పాటుపడుతున్నారని, రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు విదేశాల్లో పర్యటిస్తున్నారని అన్నారు. విద్యా వ్యవస్థలో లోకేష్ తెచ్చిన మార్పులు విద్యార్థుల భవితవ్యానికి దిక్సూచిలా మారాయని నేతలు పేర్కొన్నారు.






# పండగలా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి నేతలు కంభం విజయరామిరెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ, నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని అన్నారు. ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. లోకేష్ యువగళంతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారని అన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారని చెప్పారు.

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నారా లోకేష్ జన్మదినాన్ని పండుగలా చేసుకున్నామని తెలిపారు. లోకేష్ రాష్ట్రానికి అమూల్యమైన నాయకుడిలా మారబోతున్నారని అన్నారు. నాయకుడిగా మారాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి.. యువగళంతో వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని అన్నారు. ఒక అనుభవమైన లెజెండ్ లీడర్ నాయకత్వంలో నారా లోకేష్ పని చేస్తున్నారని అన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, యువగళంతో నారా లోకేష్ సత్తా చాటారని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### యువగళంతో లోకేష్ ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు: కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి: యువగళంతో మంత్రి నారా లోకేష్ ప్రజల్లో విశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపారని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను పండుగలా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు శాసనసభ్యులు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికి, ప్రజలకు భరోసా, నమ్మకం కల్పించడానికి నాడు లోకేష్ యువగళం కార్యక్రమం చేపట్టారని తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టి వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, వాటికి నేడు పరిష్కారం చూపుతున్నారన్నారు. కోటి సభ్యత్వాలు జరిగాయాంటే అది లోకేష్ కృషి అని తెలిపారు. సభ్యత్వాలు తీసుకున్న వారిలో ఎక్కువ మంది యువత ఉండటం లోకేష్ పై రాష్ట్రంలోని యువత పెట్టుకున్న ఆశలకు నిదర్శనమని తెలిపారు. లోకేష్ ను భావి ముఖ్యమంత్రిని చేసే విధంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో

రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొగ్గవరపు కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం లో 302 యూనిట్ల రక్తం సేకరించారు. ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ లోకేష్ బాబు గారి జన్మదినం అంటే తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు పండుగ రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### యర్రగొండపాలెంలో విద్యార్థినులకు నోట్ బుక్స్ పంపిఫీ

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన ం సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, సాంఘిక సంక్షేమ బాలికల కాలేజీ వసతి గృహం, బీసీ సంక్షేమ బాలికల వసతి గృహం, ప్రభుత్వ బాలికల మిని గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ , నోట్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. సుమారు 4 వేల పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గిద్దలూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. టీడీపీ కార్యాలయం వద్ద లోకేష్ చిత్రపటానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాలాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొని వచ్చి నాణ్యమైన విద్యను అందించటంలో యువతకు ఉపాధి కల్పించడంలో ఎనలేని కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ అన్నారు. అనంతరం గిద్దలూరు పట్టణ ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. మధ్యాహ్నం అన్నా క్యాంటీన్‌లో ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, వెంకట దాసు, మరియు పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

నెల్లూరు రూరల్ నియోజకవర్గం కందమూరు గ్రామంలో పండుగ వాతావరణంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 42కేజీల భారీ కేక్ ను కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి వైసిపి పార్టీని అంతమొందించి అధికారంలోకి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా నారా లోకేష్ కృషి చేశారని అన్నారు. లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని అన్నారు. యువగళంతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారని అన్నారు.

### నెల్లూరు కోటమిట్ట మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో పుస్తకాల పంపిణీ

నెల్లూరు: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నెల్లూరు కోటమిట్టలోని మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు షేక్ వసిం నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పెన్సిల్ బాక్స్‌లు, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు వసీం మాట్లాడుతూ నిరంతరం రాష్ట్ర భవిష్యత్త కోసం శ్రమించే నాయకుడు నారా లోకేష్ అన్నారు. విద్యార్థులు మంత్రి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో నౌషాద్, వెంకటాద్రి, ప్రతాప్, రామకృష్ణ, నాగూర్, షాహీద్ తదితరులు పాల్గొన్నారు.

### యువతరానికి స్ఫూర్తి లోకేష్ అన్న: గొట్టిపాటి లక్ష్మి

దర్శి: దర్శి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణం, ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచరువు సత్యనారాయణ (చిన్న) తదితర నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ యువతరానికి స్ఫూర్తి లోకేష్ అన్నారు. నిరంతర కృషీవలుడు అయిన లోకేష్ యువతరానికి స్ఫూర్తి ప్రధాతగా చెప్పవచ్చున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఆయన నిరంతరం ప్రజల కోసం పడుతున్న తపన మనం మర్చిపోలేము. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరం ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటం అభినందనీయం. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రజా దర్బారు నిర్వహిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కోసం పనిచేస్తూ నాయకుడు అంటే సేవకుడిగా ప్రజల కోసం పరితపిస్తున్న నేత లోకేష్. ఆయన స్ఫూర్తి మనందరికీ స్ఫూర్తిదాయకం ముఖ్యంగా మాలాంటి యువతకు మరింత స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, సంగా తిరుపతి రావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచరువు సత్యనారాయణ (చిన్న), ఉపాధ్యక్షులు కల్లూరి సుబ్బు, అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, క్లస్టర్ లు, కౌన్సిలర్ లు, బూత్ ఇంచార్జి లు, టౌన్ అధ్యక్షులు వాసు, నియోజకవర్గం లోని వివిద హొదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

### నెల్లూరు గుప్తాపార్కు సెంటర్‌లో..

నెల్లూరు: టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు , మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాత రావు ఆధ్వర్యంలో యువ నేత, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా , బూత్ స్థాయి నాయకులు, మహిళలు, టీడిపి కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు , డివిజన్








ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ , అధ్యక్షులు ఎనికపాటి చెంగయ్య చారి , కల్వకుంట భాస్కర్ , , కోటపాటి రాజ , మురళి రెడ్డి, మునిశేఖర్ , సీమకుర్తి వెంకటేశ్వర్లు , సిద్ధకళాచారి , అద్దంకి చంద్ర , కంచి కృష్ణ , కలవకుంట సుధా , కంచి రాధాకృష్ణ , కుంచాల శ్రీనివాసులు , పిల్లా ప్రసాద్ , ముని కుమార్ , వీరమల్లు చంద్ర , సారిక, రభియా, రమీజా, చైతన్య, కవిత, సునీత గణేషన్ , మౌనిక, ప్రియాంక , నాగమణి తదితరులు పాల్గొన్నారు.










# ఘనంగా డైనమిక్ లీడర్ లోకేష్ జన్మదిన వేడుకలు

పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే, మన డైనమిక్ లీడర్ నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోరంట్ల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు బూదిలి గవర్నమెంట్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే కేక్ కట్ చేయించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి**

పెనుకొండ పట్టణం మడకశిర రోడ్డులోని ఎంపీ బీకే పార్థసారధి తన కార్యాలయంలో కేక్ కట్ చేసి, నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెనుకొండ పట్టణంలోని బసవ తారకరామ కాలనీ లోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు తరువాత పాఠశాలలోని సుమారు 200 మంది పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో..**

అనంతపురం నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు.

**టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో**

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి అనిత, రెక్టార్ ప్రొఫెసర్ వెంకట నాయుడు, రమేష్ బాబు , తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడపూటి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జగదీష్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ కిరణ్, ఎస్కే యూనివర్సిటీ టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగ తిరుపాల్, భాస్కర్, విద్యార్థులు నవీన్ మనోహర్ , సునీల్, పవన్, చందు, మహేష్, ఉపాధ్యక్షుడు కప్పల నరేష్, జిల్లా కార్యదర్శి శివ, కోగర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**కమలాపురం ఎమ్మెల్యే పుత్తా ఆధ్వర్యంలో**

కమలాపురం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పుత్తా







కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మంత్రి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో**

వెంకటాపురం: రామగిరి మండలం వెంకటాపురంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలకు అందజేశారు. యువ నాయకుడు నారా లోకేష్ కు హ్యాపీ బర్త్ డే అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్ కోసం పరితపిస్తున్న నాయకుడు నారా లోకేష్ అని ప్రశంసించారు. లోకేష్ ఎన్టీఆర్ మనవడు, చంద్రబాబు కుమారుడిగా కాకుండా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయన పార్టీలో అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ.. వారి సంక్షేమం కోసం కూడా ఆలోచిస్తున్నారన్నారు. సభ్యత్వ నమోదులో దేశంలోనే అగ్రగామిగా పార్టీని నిలిపారంటే ఆయన సత్తా ఏమిటో అర్థమవుతుందన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చే దిశగా శ్రమిస్తున్నారని సునీత, శ్రీరామ్ అన్నారు.

**జమ్మలమడుగు ఇన్‌చార్జ్ భూపేష్ ఆధ్వర్యంలో**

జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో








తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో**

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ యాదవ్ హాజరయ్యారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కల్యాణదుర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్త దాన కార్యక్రమంలో దాదాపు 3వేల మందికి పైగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారందరికీ జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే సురేంద్ర బాబు సర్టిఫికేట్లు అందజేసి రక్తదానం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే 5 వేల మంది పేద మహిళలకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్ చౌదరి, పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు వైపి రమేష్, మండల కన్వీనర్లు శర్మాస్ వలి, శ్రీరాములు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మోరేపల్లి మల్లికార్జున, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు టీడీపీ కార్యాలయంలో**

యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ప్రొద్దుటూరు నెహ్రూరోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి బచ్చల పుల్లయ్య, ఇతర నాయకులు కలసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి , వియస్ ముక్తియర్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి , రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, మున్సిపల్ కౌన్సిలర్లు మురళి, మహమ్మద్ గౌస్,కమల్ బాషా,జంబాపురం రామాంజనేయులు నాగేంద్ర, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, అమిర్, చల్లా రాజగోపాల్ యాదవ్, కామిశెట్టిబాబు,వంగళ నారాయణారెడ్డి, అంజి,రసూల్ గౌస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మానేసముద్రంలో ఉచిత వైద్యశిబిరం**

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ అశ్వత్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మానేసముద్రం ప్రజలకు ఎన్టీఆర్ ఉచిత ఆరోగ్య సేవలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించారు.

**ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో**

యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఆదోనిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్, బూత్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి నారా లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**అనంతపురంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో**

అనంతపురంలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో 3వందల ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎం.ఎస్.రాజు ఆటో నడిపారు. నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఆటో ర్యాలీ సాగింది. జై నారా లోకేష్ అంటూ పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్ రాజు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లోకేష్ యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ఒక సంచలనం అన్నారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పనే లోకేష్ లక్ష్యం















- **బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ**
- **ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు**
- **విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ**

పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉద్యోగాలు కూడా కల్పించాలన్నదే టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి మంత్రి సవిత తెలిపారు. మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను రాంపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. ఈ దశలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఏరికోరి విద్యా శాఖను తీసుకున్నారన్నారు. నిర్వీర్యమైపోయిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేపనిలో ఉన్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందించడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో భారీ ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. కేవలం నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, ఉద్యోగాలు కూడా కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకొస్తున్నారన్నారు. మన విద్యార్థుల మేథో శక్తిని ఇక్కడే వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆయా పరిశ్రమలకు తగ్గట్లు స్కిల్ పెంపుదలకు విద్యార్థులకు శిక్షణ కూడా ఇస్తున్నారన్నారు. గడిచిన అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలూ గాడి తప్పాయని, పాలన కుంటుపడిందని మంత్రి సవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ యువ గళం పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అదే సమయంలో వైసీపీని మట్టి కరిపించి, టీడీపీ కూటమి విజయానికి కీలకపాత్ర పోషించారన్నారు. కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ భరోసా నింపుతున్నారని మంత్రి నారా లోకేశ్ ను సవిత కొనియాడారు. దేశంలోనే ఏ రాష్టంలోనూ లేనివిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ సమావేశాలు నిర్వహించిన ఘనత లోకేశ్ దేనని మంత్రి సవిత కొనియాడారు. ఏ పాఠశాలలో విద్యార్థుల హాజరు తక్కువయితే వెంటనే సంబంధిత పాఠశాల సిబ్బందికి సమాచార మందిస్తారని, ఇది లోకేశ్ కు విద్యా వ్యవస్థ బలోపేతంపై తనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని మంత్రి తెలిపారు.

### త్వరలో ఎంజేపీ స్కూల్‌కు శాశ్వత భవనం

రాంపురంలో ఎంజేపీ స్కూల్‌కు శాశ్వత భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే స్థలం గుర్తించామని, నిధులు మంజూరు విషయమై సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రస్తుత తాత్కాలిక భవనంలో ఎంజేపీ స్కూల్ ను నిర్వహిస్తున్నామని, వీలైనంత త్వరగా శాశ్వత భవనంలోకి స్కూల్ ను తరలించడానికి కృషి చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

### కేజీబీవీ ఏర్పాటుకు కృషి

రానున్న టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు మంత్రి సవిత సూచించారు. ఎంజేపీ స్కూల్ కు శాశ్వతభవనం నిర్మించే బాధ్యత తనదని, వచ్చే పదో తరగతి ఫలితాల్లో వంద శాతంఫలితాలు సాధిస్తే, అదే మీరు తనకు ఇచ్చే బహుమతి అని మంత్రి తెలిపారు. పెనుకొండలో కస్తూర్బా బాలికా విద్యాలయం ఏర్పాటు కు కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### 20 లక్షల ఉద్యోగాలే కల్పనే లోకేశ్ లక్ష్యం

అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకులు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా, పండగ వాతావరణంలో జరుపుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో లోకేశ్ ప్రణాళికలు రచించుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో కేవలం 7 నెలల కాలంలో ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడుతూ, రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురాడానికి సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి లోకేశ్ దావోస్ లో నిర్వహిస్తున్న వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో పాల్గొన్నారన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ, తాను కూడా పూల బొకేలు, పూల దండలకు బదులు పుస్తకాలు, పెన్నులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇలా సేకరించిన పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు అందజేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో

అనంతపురంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలలో తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదలకు అన్నదానం, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

### గుంతకల్ ఎమ్మెల్యే జయరాం ఆధ్వర్యంలో

అనంతపురం జిల్లా గుంతకల్లులో మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భ సందర్భంగా దొన్నెముకల రోడ్డు కస్తూరిబాయ్ స్కూల్ నందు నారా లోకేష్ అభిమాన సంఘం అధ్యక్షుడు జే ఆనంద్ రెడ్డి సమక్షంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి గారు వేడుకను నిర్వహించి బుక్స్, పెన్స్, స్టీల్ గ్లాసులు, బుక్ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ , పతిహిమబిందువు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో

శింగనమల నియోజకవర్గం నార్పల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జిల్లా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆలం వెంకట నరసానాయుడు కేక్ కట్ చేశారు. అలాగే కూరగానిపల్లి చెన్నకేశవ ఆశ్రమం నందు వృద్దులకు అన్నదానం చేశారు. సత్యసాయి అనాధ ఆశ్రమం నందు చిన్నపిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చి అన్నదానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.

### యువత భవిష్యత్తు కోసం లోకేష్ కృషి

మడకశిర : ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రివర్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వృత్తివిద్య జూనియర్ కళాశాలలో లోకేష్ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎం.ఎస్.రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు. కళాశాల విద్యార్థులు మంత్రి నారా లోకేష్ కు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్తడే లోకేష్ సార్ అంటూ అక్షరాల రూపంలో విద్యార్థులు కూర్చుని మంత్రి నారా లోకేష్ కు వినూత్నంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు కాసేపు మధ్యాహ్నభోజనం వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో క్రింద కూర్చుని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, అమలవుతున్న మెనూపై విద్యార్థులను ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర యువత భవిష్యత్తు కోసం దావోస్ లో మైనస్ 6 డిగ్రీల వాతావరణంలోనూ శ్రమిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి, సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో నాయకులు, కార్యకర్తలకు లోకేష్ అన్నివిధాలా అండగా నిలిచారు అని ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, జెడ్పీటీసీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు, టిఎన్ఎస్ఎఫ్, టి.ఎన్.టి.యుసి, తెలుగు యువత, సాగు నీటి సంఘం అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పసుపు జెండాని నమ్ముకున్న వారికి కొండంత అండగా ఉంటూ తాతకు తగ్గ మనవుడిగా తండ్రికి తగ్గ తనయుడిగా ఎల్లవేళలా ప్రజాసేవకు అంకితమైన మన నారా లోకేష్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సాగునిటీ సంఘము అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు, కన్వీనర్ ఎర్రినాగప్ప,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ తలారి కుళ్లాయప్ప,క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మి నారాయణ,తెలుగు యువత నాయకులు చంద్రబాబు, మహేష్, వెంకటనారాయణ రెడ్డి, బాలయ్య యూనిట్ ఇంచార్జ్ లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో

కర్నూలు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కె.యి. శ్యాంకుమార్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , మంత్రాలయం నుండి యన్. రాఘవేంద్రారెడ్డి, పార్టీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకటరాముడు, నాగరాజుయాదవ్, కె.వి. సుబ్బారెడ్డి, ఇతర నాయకులతోపాటు అత్యదిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.







# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పరుగులు

◆ రైతులకు కరెంటు కష్టాలు రానివ్వం

◆రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు అందజేత

◆మంత్రి సవిత స్పష్టీకరణ

పెనుకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. వ్యవసాయంలో రైతులకు కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందని అన్నారు. పెనుకొండ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 92 ట్రాన్స్‌ఫార్మర్లను గురువారం రైతులకు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి నాయకుల ఒత్తిడితో కేవలం వైసీపీ సానుభూతిపరులకి మాత్రమే అందచేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలు చూడకుండా ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి ట్రాన్స్‌ఫార్మర్లను ఇస్తున్నామని తెలిపారు . అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా 92 ట్రాన్స్‌ఫార్మర్లను 144 సర్వీస్‌లకు అందజేశామఅన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న 184 ట్రాన్స్‌ఫార్మర్లను కూడా త్వరలోనే అందజేస్తామని మంత్రి తెలిపారు.



ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా రెండు సబ్ స్టేషన్‌లకు భూమి పూజ చేసి పనులు కూడా ప్రారంభించామని, మరో మూడు సబ్ స్టేషన్‌లకు కూడా త్వరలో పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. త్వరలో రైతులకు రైతు భరోసా కింద రైతులకు 20 వేల రూపాయలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 9 గంటలు నాణ్యత మైన కరెంటు ఇస్తున్నామని అదేవిధంగా ఎన్నికల హామీలో ప్రకారం మోటర్లకు మీటర్లు రద్దు చేసామని మంత్రి సవితమ్మ తెలిపారు .రైతులకు డ్రిప్ ఇరిగేషన్,



స్పింక్లర్లు కూడా అందజేస్తున్నామని తెలిపారు..సోలార్ రూఫ్ టాప్ తో పర్యావరణానికి హాని తగ్గుతుందని ప్రతి ఒక్కరూ ఇంటిపైన సోలార్ రూఫ్ ను బిగించుకోవాలని దీనివల్ల ప్రజలకు కరెంటు బిల్లు తగ్గుతుందని కావున విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించి ప్రతి ఒక్కరు సోలార్ వాడేలా ప్రోత్సహించాలని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేస్తాం

◆ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పష్టీకరణ

కళ్యాణదుర్గం (చైతన్యరథం): కళ్యాణదుర్గం ప్రాంతంలో రక్త నిల్వ కేంద్రం లేకపోవడంతో ప్రమాదాలు జరిగిన సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలసి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతలో ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. యువగళం సారథి, యువ నాయకుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరనికి విశేష స్పందన వచ్చిందని అందులో భాగంగానే ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 2500 మందికి పైగా రక్తాన్ని అందించారని తెలిపారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడా మరింత అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు మరింత ఎక్కువ మంది దాతలు ముందుకు వచ్చే విధంగా చూడాలాని పిలుపినిచ్చారు. ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెగా రక్త దాన శిబిరం అందరి సహకారంతో సజావుగా సాగిందని అందుకు సహకరించిన రెడ్ క్రాస్, ఆర్డీటీ, ప్రభుత్వ వైద్య సిబ్బందికి, ఉపాధ్యాయ సిబ్బందికి, టీడీపీ నాయకులు, కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.





## ప్రశాంతతకు మారు పేరుగా ధర్మవరం సబ్ డివిజన్‌ని మార్చండి

◆నూతన డీఎస్పీ హేమంత్ కుమార్‌కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

◆పోలీసుల విధి నిర్వహణలో మా జోక్యం ఉండదు

వెంకటాపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చాక.. ధర్మవరం సబ్ డివిజన్ లో శాంతి భద్రతలు బాగున్నాయని.. ఈ ప్రాంతాన్ని ప్రశాంతతకు మారు పేరుగా మార్చాలని ధర్మవరం నూతన డీఎస్పీ హేమంత్ కుమార్‌తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటాపురంలోని ఆమె నివాసంలో కలిసి పలు అంశాల పై చర్చించారు. గతంలో ఇక్కడ శాంత్రి భద్రతలు అంత సరిగా ఉండేవి కాదని.. రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉండేవని.. సామాన్యులకు న్యాయం జరిగేది కాదని ఎమ్మెల్యే సునీత అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కాస్త పరిస్థితులు మారాయన్నారు. అయితే ఈ సబ్ డివిజన్‌లో సమస్యాత్మక ప్రాంతాలు ఉన్న నేపథ్యంలో డీఎస్పీగా మీరు చాలా కీలకం అన్నారు. మీ విధి నిర్వహణలో మా జోక్యం ఎక్కడా ఉండదన్నారు. పూర్తి స్వేచ్ఛగా, పార్టీలకతీతంగా పని చేయాలని సూచించారు. అదే సమయంలో వెంకటాపురంలో శుక్రవారం జరగనున్న పరిటాల రవి 20వ వర్ధంతికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ సమీక్షించారు.

# ఫ్లైఓవర్ సమస్య పరిష్కారిస్తాం

◆డి.హీరేహాల్ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ భరోసా

రాయదుర్గం (చైతన్యరథం): డి.హీరేహాల్ ప్రజలకు గుదిబండలా మారిన ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి ఎంపిలతో కలసి ఢిల్లీకి వెళతామని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. తప్పకుండా అక్కడ పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. డి.హీరేహాల్ మండల కేంద్రం మీదుగా వెళుతున్న 105 ఏ జాతీయ రహదారిపై నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ చాలా ఏళ్లుగా వివాదం రేపుతోంది. పట్టణాన్ని విడదీసేలా మట్టితో కాకుండా పిల్లర్ విధానం ద్వారా నిర్మించాలని గ్రామస్థులు పట్టుపడుతున్నారు. ఏ సమస్యపై బళ్ళారి ఎంపీ తుకారాం, భారత జాతీయ రహదారుల విభాగం అనంతపురం సర్కిల్ పిడి శిరీష్ గంగాధర్, రెవిన్యూ అధికారులు, టిడిపి నేతలు గ్రామస్థులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ.... వైకాపా పాలనలో అప్పటి పాలకులు ప్రజాభీష్టాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం వల్లే సమస్య జటిలమైందని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఆనాడు స్వప్రయోజనాల గురించే వారు



ఆలోచించారన్నారు. ప్రతిపాదన దశలోనే స్థానికులను సమావేశ పరచి నిర్ణయం తీసుకుని ఉంటే బాగుండేదన్నారు. సాధారణంగా జాతీయ రహదారులు నిర్మించేందుకు ముందే రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం సంప్రదింపులు చేస్తుందన్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు సమీక్షించి అంచనాలు పంపడం జరుగుతుందన్నారు. అందులో లోపాలుంటే రాష్ట్రానికి కేంద్రమే అక్షింతలు వేస్తుందన్నారు. ఆ తరువాతే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు ఆరంభమయ్యాక ఏవైనా చేర్పులు, మార్పులు జరగాలంటే కేంద్ర నిర్ణయమే కీలకమన్నారు. ప్రస్తుతం గ్రామస్థులు వ్యక్తపరుస్తున్న సమస్య కేంద్ర పరిధిలోనే పరిష్కారం కావాలన్నారు. అదృష్టవశాత్తు నేడు అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ బలపరుస్తున్న ప్రభుత్వాలే అధికారంలో ఉన్నందున గ్రామస్థుల కోరిక నెరవేర్చుకోవచ్చని అభిప్రాయపడ్డారు. త్వరలో పార్లమెంట్ సమావేశాలు జరగబోతున్నాయని తెలిపారు. అనంతపురం, బళ్ళారి ఎంపీ లతో పాటు మన రాష్ట్రం నుండి ఎంపికైన కేంద్ర మంత్రుల సహకారంతో సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేలా ప్రయత్నం చేద్దామని హామీ ఇచ్చారు. అందరి కోసం కలసికట్టుగా ఢిల్లీ కి వెళతామని హామీ ఇచ్చారు. సమావేశ అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాలవ కేకు కట్ చేసి టిడిపి నేతలకు తినిపించారు. ఈ సమావేశములో ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలకు కొత్త భవనం

డి.హీరేహాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే కాలవ పరిశీలించారు. భవనం శిథిలావస్థలో ఉందని కొత్త భవనం మంజూరు చేయించాలని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించారు. భవన స్థితిగతులు పరిశీలించిన ఎమ్మెల్యే విద్యాశాఖ దృష్టికి సమస్యను తీసుకెళ్లి నూతన భవన మంజూరుకు ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం స్థానిక జ్యోతిరావు పూలే సంక్షేమ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల నిఘంటువులు పంపిణీ చేశారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ సర్కారు అవినీతిలో దిట్ట



◆ **బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శ**

న్యూఢిల్లీ: పదేళ్ల ఢిల్లీ పాలనలో ఆమ్ ఆద్మీ పార్టీ సర్కారు అవినీతిలో అన్ని రికార్డులు దాటేసిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఢిల్లీలోని ఉత్తమనగర్‌లో నిర్వహించిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎంతో అమాయకంగా నటిస్తూ అబద్ధాలు చెబుతారని విమర్శించారు. ఈ విషయంలో పోటీ పెడితే ఆయన్ని ఎవరూ అధిగమించలేరని ఎద్దేవా చేశారు.

గత పదేళ్లలో ఢిల్లీలో అభివృద్ధి ఏమైనా జరిగిందంటే.. అది మోదీ వల్లేనని, ఇతరులెవరూ కారణం కాదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు ఆప్‌కు తగిన బుద్ధి చెబుతారని నడ్డా అన్నారు. నూతన మద్యం విధానం పేరుతో ఆప్ ప్రభుత్వం ఢిల్లీ ప్రజల జేబులకు కన్నం పెట్టిందని విమర్శించారు. రాబోయే ఎన్నికలు ఢిల్లీ భవిష్యత్తు నిర్ణయిస్తాయని, దానిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని సూచించారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# మహా కుంభమేళాతో ప్రయాగరాజ్‌లో సందడి

◆ **నేటికి 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు**



ప్రయాగరాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాతో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ కళకళలాడుతోంది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతోందని తెలిపింది. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని వెల్లడించింది. గురువారం మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపింది.

మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించారు. 1.7 కోట్ల మంది పౌష్ పూర్ణిమ వేడుకలో పాల్గొన్నారు. దీంతో పండుగల వేళలో స్నానాల ప్రదేశంలో భక్తుల సంఖ్యపై పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమలులో ఉండవు. అయితే.. ఈసారి కుంభమేళాకు 45 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు 10 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈనెల 13న మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ కార్యక్రమం 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు సృష్టించింది. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

# ఆప్ పాలనలో డంపింగ్ యార్డ్‌లా ఢిల్లీ

◆ **ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ విమర్శ**



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌లా మార్చేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఢిల్లీలో బీజేపీ ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఢిల్లీని డంపింగ్ యార్డ్‌గా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్ రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజ్రీవాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి" అని సీఎం యోగి డిమాండ్ చేశారు.

"నొయిడా– ఘజియాబాద్ రోడ్లకు ఢిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. ఢిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. నీటి సమస్య కొరత ఢిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని" అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ఐదేళ్లలో నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తా

◆ **ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హామీ**

న్యూఢిల్లీ: దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నిరుద్యోగులను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లలో ఢిల్లీలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు ఆయన గురువారం ఓ వీడియోను విడుదల చేశారు.

'యువతకు ఉపాధి కల్పించడమే నా ప్రాధాన్యత. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు మా బృందం ఓ ప్రణాళికను రూపొందిస్తోంది. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం రెండేళ్లలో 48 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. అంతేకాక.. మూడు లక్షలకు పైగా ప్రైవేటురంగ ఉద్యోగాలను కల్పించాం. ఉపాధి ఎలా సృష్టించాలో మాకు బాగా తెలుసు. ప్రజల మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఢిల్లీలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తా' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.



# మిస్టరీ మరణాలపై దర్యాప్తు

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న మిస్టరీ మరణాలపై దర్యాప్తు జరుగుతోందని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. వీటికి అంటువ్యాధి కారణం కాదని వెల్లడించారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు.

జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో 17 మంది అనూహ్య రీతిలో మృతి చెందారు. "ఈ మరణాలకు బ్యాక్టీరియా, వైరస్ కారణంగా కాదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. కొన్ని విషపూరిత పదార్థాలను గుర్తించాం. అవి ఏమిటో నిర్ధారించే దిశగా దర్యాప్తు జరుగుతోంది. ఇతర కోణాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఏదైనా కుట్ర ఉందని తేలితే.. తగిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి వెల్లడించారు.

ఇదిలాఉంటే.. బుధాల్ గ్రామాన్ని ఇప్పటికే అధికారులు కంటైన్మెంట్ జోన్‌గా ప్రకటించారు. ఇకపై గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేటు సమావేశాలు జరపకూడదని నిషేధాజ్ఞలు జారీ చేశారు. అయితే, బాధిత కుటుంబాలు, వారి సన్నిహితులు ప్రభుత్వ అధికారులు అందించే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని.. వారి ఇళ్లలో ఉన్న ఇతర పదార్థాలను వినియోగించకూడదని హెచ్చరికలు జారీ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బాధిత కుటుంబాల ఇళ్లలోని ఆహారపదార్థాలను స్వాధీనం చేసుకొని పరీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. 11 మందితో కూడిన బృందం ఈ మిస్టరీ మరణాలపై దర్యాప్తు చేస్తోంది.

# పురుషుల హక్కులకు కమిషన్ ఏర్పాటు చేయాలి

◆ **కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎల్దోష్ డిమాండ్**



తిరువనంతపురం: పురుషులు తమ హక్కులను కాపాడుకునేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలని కేరళకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎల్దోష్ పీ కున్నపిళే డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలతో పురుషులపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేస్తున్నారని, అలాంటి కేసుల్ని ఎదుర్కొనేందుకు పురుషుల హక్కుల కమిషన్ కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు మెంబర్స్ బిల్లును కేరళ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

ఎర్నాకుళంలోని పెరంబవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన ఎల్దోష్ కున్నపిళ్లేపై గతంలో లైంగిక ఆరోపణలు కేసులు ఉన్నాయి. అయితే పురుషుల కమిషన్‌కు చెందిన ముసాయిదా బిల్లు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. తన కేసును డిఫెండ్ చేసుకోవడం కోసం ఇలా చేయడం లేదని, ఓ పబ్లిక్ వర్కర్‌గా తన కేసును ఎదుర్కొనే మానసిక ధైర్యం తనకు ఉన్నదని, కానీ అనేక మంది మగవాళ్లు తప్పుడు కేసుల వల్ల మానసిక వేదనకు గురవుతున్నారని ఆ ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చాలామంది పురుషులపై లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయని, తప్పుడు ఆరోపణల వల్ల వాళ్లు వత్తిడికి లోనవుతున్నారని, కొందరు డబ్బులు చెల్లించి ఆ కేసుల నుంచి తప్పించుకుంటున్నారని, కొందరైతే ఏమీ చేయలేక పరారీ అవుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అయితే మహిళా కమిషన్ తరహాలోనే పురుషులు తమ హక్కులను కాపాడుకునేందుకు కమిషన్ ఏర్పాటు చేయాలని, మగవాళ్లు ఆ కమిషన్ వద్దకు వెళ్లి తమ ఫిర్యాదులు నమోదు చేసుకునే రీతిలో ఉండాలన్నారు.

మహిళలను అబలలుగా భావించడం వల్ల వారికి కొన్ని హక్కులు, ప్రివిలేజీలు కల్పించారని, కానీ ఆ రక్షణాత్మక హక్కులను వాడుకుని మగవాళ్లను ఆడవాళ్లు ట్రాప్ చేస్తున్నారని, ఆ తర్వాత వేధింపులకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎమ్మెల్యే ఎల్దోష్ తనపై మూడుసార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు ఓ మహిళ కేరళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పదేళ్ల పాటు ఆ ఎమ్మెల్యే, మహిళ మధ్య పరిచయం ఉందని, కానీ ఆ తర్వాత బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓసారి ఎమ్మెల్యే, ఆ మహిళ బహిరంగంగా వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో ఆ ఇద్దర్నీ ఆపేందుకు పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. తనపై అత్యాచారం చేసినట్లు ఆ మహిళ ఆరోపించడంతో కేసు మరో మలుపు తిరిగింది. దీంతో ఎమ్మెల్యే ఎల్దోష్ ఆ కేసులో ముందస్తు బెయిల్ తీసుకున్నారు.

## మావోయిస్టులు అమర్చిన మందుపాతర నిర్వీర్యం

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గడ్‌లోని అడవులను పోలీసు బలగాలు జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులను మట్టుబెట్టడమే లక్ష్యంగా.. పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. వేలాది మంది పోలీసులు బీజాపూర్ జిల్లాలోని అడవులను తమ ఆధీనంలోకి తీసుకుని, మావోయిస్టుల కదలికలను పసిగడుతూ.. బుల్లెట్ల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా బీజాపూర్ జిల్లా అవపల్లి – బాసగూడ రోడ్డుపై మావోయిస్టులు మందుపాతరను అమర్చారు. హైవేపై ఓ సొరంగం తవ్వి పోలీసుల వాహనాలే లక్ష్యంగా ముందుపాతరను మావోయిస్టులు పాతిపెట్టారు. మందుపాతరను గుర్తించిన సీఆర్పీఎఫ్ సిబ్బంది, అత్యంత జాగ్రత్తగా దాన్ని నిర్వీర్యం చేశారు. ఇక సుక్మా జిల్లాలో కూడా మరో డంప్‌ను భద్రతా బలగాలు కనుగొన్నాయి. జిల్లాలోని దుల్లేడ్, మెట్టుగూడ అటవీ ప్రాంతంలో 203 కోబ్రా బెటాలియన్, సీఆర్పీఎఫ్ 131 బెటాలియన్ సిబ్బంది కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మెట్టుగూడ గ్రామం నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో ఒక గుహను కనిపెట్టారు. అందులో పరిశీలించగా 21 ఐఈడీలు, మల్టీ బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్, ఒక జనరేటర్ సెట్, లాత్ మెషిన్ పరికరాలు, భారీ మొత్తంలో పేలుడు తయారీ పదార్థాలు, తుపాకీ తయారీ పరికరాలు, వైద్య సామగ్రి ఉన్నాయి. భద్రతా బలగాలు భారీ ఆయుధ డంప్‌ను స్వాధీనం చేసుకోవడంతో మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది.



# ‘ఇగ్వానా’కు తైవాన్ చెక్

తైవాన్ వ్యవసాయరంగాన్ని ‘ఇగ్వానా’లు తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో 1.2 లక్షల ఇగ్వానాలను మట్టుబెట్టేందుకు తైవాన్ సన్నద్ధమవుతుంది. ద్వీపదేశమైన తైవాన్లోని దక్షిణ ప్రాంతంలో 2 లక్షల ఇగ్వానాలున్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. బల్లుల జాతికి చెందిన సరీసృపాలు (పాకేజీవులు) ఆకులను ఆహారంగా తీసుకుంటాయి. గుంపులు గుంపులుగా పంట పొలాల్లోకి చొరబడి నాశనం చేస్తుంటాయి. వీటి బెడద ఎక్కువ కావడంతో అప్రమత్తమైన ప్రభుత్వం గతేడాది ప్రత్యేక బృందాలను నియమించి.. దాదాపు 70 వేల ఇగ్వానాలను మట్టుబెట్టింది. అయినప్పటికీ.. ఏడాది తిరిగే లోపలే మళ్లీ వాటి సంఖ్య పెరిగిపోయింది. ఇవి ఎక్కువగా అటవీ ప్రాంతానికి దగ్గర్లోనూ, గ్రామ శివారుల్లోనూ జీవనం సాగిస్తుంటాయి. వాటి గూళ్లను గుర్తించడంలో సహకరించాలని స్థానికులను ప్రభుత్వం కోరుతోంది. విషపు గుళికెలు కాకుండా ఈటెలు, బాణాలతోనే వాటిని చంపేలా మార్గదర్శకాలు జారీ చేసే యోచనలో ఉంది.



# మళ్లీ.. కార్చిచ్చు!

*అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా శాంతించడం లేదు. దీనికితోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలు చెలరేగాయి. దీంతో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కాస్టాయిక్ లేక్ సమీపంలోని కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. కాస్టాయిక్ లేక్ సమీపంలో బుధవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కొన్ని గంటల వ్యవధిలోనే అగ్నికీలలు 39 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను, పొదలను బూడిద చేశాయని అధికారులు వెల్లడించారు. తాజాగా కార్చిచ్చు మొదలైన ప్రాంతం.. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ప్రాంతాల్లో మంటలు ఇంకా ఆరలేదు. దీనికితోడు, దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు మరింత ప్రమాదకరంగా మారాయి. గాలి బలంగా వీస్తుండటంతో మంటలు ఒక చోటునుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి. అగ్నికీలల తీవ్రత దృష్ట్యా మంటలను అదుపు చేయడం అతి కష్టంగా మారిందని అధికారులు వెల్లడించారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తాజా కార్చిచ్చుతో దాదాపు 50వేల మందికి పైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి.*



# కడుపులో పడకముందే కాలుష్యం కాటు

*గర్భధారణకు ముందు మూడు నెలలు పాటు మహిళలు పీల్చే గాలి చాలా కీలకమని పరిశోధకులు పేర్కొంటున్నారు. ఆ సమయంలో వాయుకాలుష్యానికి లోనైతే అది పుట్టబోయే శిశువుపై ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. పుట్టిన రెండేళ్లలోపు శిశువుకు బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) స్థాయిలు ఎక్కువ ఉండటంతోపాటు.. ఊబకాయం కూడా వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. గర్భం ధరించడానికి మూడు నెలల ముందు నుంచే వీర్యకణాలు, అండాలు పరిపక్వ దశకు చేరుకుంటాయి. ఈ సమయంలో తల్లి వాతావరణ కాలుష్యానికి లోనవ్వకుండా జాగ్రత్త పడాలని అమెరికాలోని కెక్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, డ్యూక్ విశ్వవిద్యాలయం, చైనాలోని ఫుదాన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు చెబుతున్నారు. 5,834 మంది తల్లులను.. వారికి పుట్టిన బిడ్డలను అధ్యయనం చేసిన తర్వాత వీరు ఈ నిర్ధారణకు వచ్చారు. ఈ పరిశోధనను ‘ఎన్విరాన్మెంటల్ జర్నల్ ప్రచురించింది. “గర్భధారణకు మూడు నెలల ముందు నుంచి పీఎం 2.5, పీఎం 10, వాహనాల నుంచి విడుదల అయ్యే నైట్రోజన్ డయాక్సైడ్ వంటి కాలుష్య కారకాలకి గురైన వారి పిల్లల్లో బీఎంఐ పెరిగింది. బిడ్డలకు ఊబకాయం రాకుండా ఉండాలంటే.. మహిళలు గర్భధారణకు మూడు నెలల ముందు నుంచే కాలుష్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ఫలితాలు హెచ్చరిస్తున్నాయి” అని పరిశోధకుడు డాక్టర్ జియావెన్ లియావో చెప్పారు.*

# మనవాళ్లను వెనక్కి రప్పిస్తాం

న్యాయపరమైన వలసలకే తాము పూర్తి మద్దతిస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. సరైన పత్రాలు లేకుండా వలస వెళ్లే భారతీయులను చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారానికి అమెరికా వెళ్లిన జైశంకర్.. తాజాగా కొంతమంది భారతీయ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం, భారత విదేశాంగ విధానం వంటి అంశాలపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. “భారతీయుల ప్రతిభ, నైపుణ్యాలకు ప్రపంచస్థాయిలో గరిష్ట అవకాశాలు దక్కాలని మేం కోరుకుంటున్నాం. అందుకే చట్టబద్ధమైన, న్యాయపరంగా వెళ్లే వలసలకు మేం పూర్తి మద్దతు ఇస్తాం. అదే సమయంలో అక్రమ రవాణా, అక్రమ వలసలను తీవ్రంగా వ్యతిరేకిస్తాం. ఎందుకంటే ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగినప్పుడు.. ఇతర నేర కార్యకలాపాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అలాంటి పరిస్థితి సరికాదు. అది దేశానికి మంచి పేరు తీసుకురాదు. అందుకే అమెరికా సహా ఏ దేశానికైనా సరే భారత పౌరులు అక్రమంగా వెళ్లినట్లు నిర్ధరిస్తే.. వారిని చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి



రప్పించేందుకు మేం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం” అని జైశంకర్ వివరించారు.

సరైన పత్రాలు లేకుండా అమెరికా వచ్చిన భారతీయులను వెనక్కి పంపించేందుకు ట్రంప్ సర్కారు చర్యలు మొదలు పెట్టిందంటూ వస్తోన్న వార్తలపై అడిగిన ప్రశ్నకు భారత కేంద్ర మంత్రి ఈవిధంగా బదులిచ్చారు. అగ్రరాజ్యం పంపించాలనుకుంటున్న భారతీయుల వివరాలను ఢిల్లీ పరిశీలిస్తోందని జైశంకర్ తెలిపారు. ప్రస్తుతానికి ఎంతమంది అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేమన్నారు. మరోపక్క అక్రమంగా వలసవచ్చిన 18,000 మందిని భారత్ వెనక్కి తీసుకోనుందని అంతర్జాతీయ మీడియా సంస్థల్లో కథనాలు వెలువడ్డాయి.

**వీసా ఆలస్యాలు ఆందోళనకరం..**

ఇక భారతీయులకు అమెరికా వీసాల జారీ ఆలస్యమవుతుండటంపై నూతన విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. “వీసా తీసుకునేందుకు 400 రోజులు ఎదురుచూడటం అనేది తీవ్రమైన విషయమే. ఇది ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. వీసా ఆలస్యాల వల్ల వాణిజ్యం, పర్యాటక రంగం మాత్రమే కాదు.. ద్వైపాక్షిక ప్రయోజనాలూ దెబ్బతింటాయి” అని పేర్కొన్నారు.

**పాక్‌తో వాణిజ్యాన్ని మేం ఆపలేదు..**

ఈ సందర్భంగా భారత్– పాక్ సంబంధాలపైనా జైశంకర్ స్పందించారు. “పాకిస్థాన్‌తో వాణిజ్యాన్ని మేం ఎన్నడూ ఆపలేదు. దీనిపై 2019లో పాక్ ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి మేం మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదా ఇచ్చాం. కానీ, ఆ దేశం మాత్రం భారత్‌కు అలాంటి హోదాకు ఇవ్వలేదు” అని వెల్లడించారు. ఇక, బంగ్లాదేశ్లో పరిస్థితుల గురించి అమెరికా విదేశాంగ మంత్రితో చర్చించినట్లు తెలిపారు.



# ఎవరీ ఉషా వాన్స్?

## గూగుల్‌ను జల్లెడ పడుతున్న అమెరికన్లు

అమెరికాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరినవేళ తన ఆహార్యంతో అందరి దృష్టినీ ఆకర్షించారు ఉషా వాన్స్. నూతన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సతీమణి, భారత సంతతి మహిళ అయిన ఆమె గురించి తెలుసుకొనేందుకు అమెరికన్లు ఆసక్తి చూపిస్తున్నారు. మతం, పౌరసత్వంవంటి వ్యక్తిగత సమాచారం కోసం గూగుల్‌లో సెర్చ్ చేశారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి.

యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. న్యాయ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేశారు. యేల్ లా స్కూల్లోనే ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే పరస్పరం ఇష్టపడ్డారు. 2014లో కెంటకీలో వివాహం చేసుకున్నారు. హిందూ సంప్రదాయంలో వీరి వివాహం జరిగింది. దంపతులకు ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. తన కెరీర్‌లో అడుగడుగునా ఆమె అండగా ఉంటుందని వాన్స్ గతంలో వెల్లడించారు. భర్త క్రిస్టియానిటీ, ఆమె హిందూమతాన్ని అనుసరిస్తున్నారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది.

దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. జన్మతః పౌరసత్వం పొందిన ఉషా వాన్స్‌పై ఈ ఆర్డర్‌వల్ల ఎలాంటి ప్రభావం ఉండదు. అది అమల్లోకి వచ్చిన తర్వాత పుట్టిన పిల్లలకు మాత్రమే నిబంధన వర్తిస్తుంది. ఇదిలా ఉంటే.. జేడీ వాన్స్ ప్రమాణ స్వీకార సమయంలో ఆమె తన ముగ్గురు చిన్నారులను చూసుకుంటూ.. మరోవైపు భర్త పక్కనే ఉంటూ ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించారు.

# ‘రన్‌వేలపై రక్షణ గోడలు తీసేద్దాం’



గతేడాది డిసెంబరులో జరిగిన విమాన ప్రమాదంతో ఉలిక్కిపడిన దక్షిణ కొరియా కీలక నిర్ణయం తీసుకుంది. విమానాశ్రయాల్లోని రన్వేల సమీపంలో కాంక్రీట్ గోడలను తొలగించాలని నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు అక్కడి మీడియా కథనాలు వెలువరించింది. రక్షణ గోడల స్థానంలో.. ప్రమాదవశాత్తు ఏదైనా ఢీకొట్టినా విచ్ఛిన్నమయ్యేలా సురక్షితమైన నిర్మాణాలు చేపట్టాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. జెజు ఎయిర్ విమానం డిసెంబర్ 29న ముయాన్ ఎయిర్‌పోర్టు రన్వేపై ల్యాండ్ అవుతూ రక్షణ గోడను ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 179 మంది ప్రాణాలు కోల్పోయారు. పక్షి ఢీ కొట్టడం వల్లే విమానం అదుపుతప్పి ఉండొచ్చని అంచనాకు వచ్చారు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోంది. విమానం ప్రమాదానికి గురవ్వడానికి రెండు నిమిషాల ముందే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది పైలట్‌ను హెచ్చరించారు. పక్షి ఢీకొట్టే అవకాశముందని సమాచారమిచ్చారు. ఈక్రమంలో విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించిన క్రమంలో దుర్ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# కొనసాగుతున్న భారత్ జైత్రయాత్ర

- శ్రీలంకపై 60 పరుగుల తేడాతో ఘన విజయం
- వరుసగా మూడో మ్యాచ్‌లో గెలుపు
- తృటిలో హాఫ్ సెంచరీ మిస్సయిన తెలుగమ్మాయి గొంగడి త్రిష
- అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్



అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను భారత్ 60 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి టోర్నీలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (49: 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక.. భారత బౌలర్ల ధాటికి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 58 పరుగులకే పరిమితమైంది. లంక టాప్-5 బ్యాటర్లలో ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయలేదు. ఆరో స్థానంలో వచ్చిన రష్మిక సెవ్వండి (15) టాప్ స్కోరర్. టీమిండియా బౌలర్లలో షబ్నమ్ 2, జోషిత 2, పరుణికా సిసోధియా 2, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లలో ఓపెనర్ త్రిష మినహా ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేదు. కెప్టెన్ నిక్కి ప్రసాద్ (11), మిథిలా వినోద్ (16), జోషిత (14) రన్స్ చేశారు. కమలిని (5), భవికా (7), ఆయుషి (5) నిరాశపర్చారు. లంక బౌలర్లలో ప్రముది, ఏసేని తలగునె, లిమాన్స తిలకరత్న రెండేసి వికెట్లు పడగొట్టగా... రష్మిక, చామోడి ప్రభోద, మనుడి నానయక్కర ఒక్కో వికెట్ తీశారు.

# ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు

- గుజరాత్ బౌలర్ సిద్ధార్థ్ దేశాయ్ ఘనత

రంజీ ట్రోఫీలో సంచలనం నమోదైంది. గుజరాత్ స్పిన్నర్ సిద్ధార్థ్ దేశాయ్ అదిరిపోయే బౌలింగ్‌తో ఏకంగా 9 వికెట్లు తీసి వారెవ్వా అనిపించాడు. ఉత్తరాఖండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 15 ఓవర్లు వేసిన దేశాయ్.. 36 పరుగులు ఇచ్చి 9 మంది ప్రత్యర్థి బ్యాటర్లను పెవిలియన్‌కు దారి చూపించాడు. అతడి దెబ్బకు అపోజిషన్ టీమ్ 30 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. క్లీన్‌బౌల్డ్‌లు, ఎల్బీడబ్ల్యూలు చేస్తూ వచ్చిన బ్యాటర్‌ను వచ్చినట్లు డ్రెస్సింగ్ రూమ్‌కు పంపించాడు. ఈ క్రమంలో గుజరాత్ తరఫున బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ నమోదు చేసిన వినూభాయ్ ధృవ్ (8/31)ను అధిగమించి టాప్‌లో నిలిచాడు.






# సచిన్‌ను కలిసిన క్రిస్ మార్టిన్

'కోల్డ్ ప్లే' సింగర్ క్రిస్ మార్టిన్.. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను కలిశారు. సచిన్ స్థాపించిన ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవానికి మార్టిన్ హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. క్రిస్ మార్టిన్ భారత్‌లో వరుసగా కాన్సర్టులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ముంబయిలో ఒకటి జరిగింది. ఈనెల 25, 26 తేదీల్లో గుజరాత్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మరో షో చేయనున్నారు. భారత్‌లోనే ఉన్న ఆయన.. తాజాగా 'సచిన్ తెందూల్కర్ ఫౌండేషన్' వార్షికోత్సవానికి హాజరయ్యారు. సతీమణి అంజలి, కుమార్తె సారాతో పాటు సచిన్ ఆయనను కలిశారు. ఆ ఫొటోలను క్రికెట్ దిగ్గజం సచిన్ తన అభిమానులతో పంచుకోవడంతో పాటు.. ఐదేళ్లలో తమ ఫౌండేషన్ సాధించిన విజయాలను వివరించారు. చిన్నారులకు క్రీడలు, ఆరోగ్యం, విద్యను అందించిన మా ఫౌండేషన్ ఐదేళ్లు పూర్తి చేసుకుంది. ఇది ప్రారంభమే అయినప్పటికీ పురోగతి పట్ల గర్వంగా ఉంది. భాగస్వాముల దార్శనికతతోనే ఇదంతా సాధ్యపడిందని సచిన్ పోస్టులో పేర్కొన్నారు.

# కోచ్, కెప్టెన్ కోసమే అలా చేశా: అభిషేక్

ఇంగ్లండ్ తొలి టీ20 మ్యాచ్లోనే భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ విశ్వరూపం చూపించాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత ఇంగ్లండ్ 132 పరుగులు చేసింది. అనంతరం అభిషేక్ శర్మ (79: 34 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సులు) విధ్వంసం సృష్టించాడు. దీంతో భారత్ కేవలం 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించిన అభిషేక్ శర్మ తన సంబరాలను విభిన్నంగా నిర్వహించుకున్నాడు. బొటనవేలు, చూపుడు వేలును పైకి చూపిస్తూ అభివాదం చేశాడు. దీంతో అతడు ఎందుకు ఇలా చేశాడనేది అభిమానుల్లో ఆసక్తి రేగింది. దానికి కారణం ఏంటో మ్యాచ్ అనంతరం అభిషేక్ వెల్లడించాడు. ఈ మ్యాచ్‌లో నన్ను నేను నిరూపించుకోవడానికి మరోసారి ప్రయత్నించా. హాఫ్ సెంచరీ సాధించడం చాలా ఆనందంగా ఉంది. అర్ధశతకం తర్వాత అలా అభివాదం చేయడానికి ఓ కారణం ఉంది. అది నా కోచ్, కెప్టెన్ కోసమే చేశా. కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్య మాకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ ఇచ్చారు. యువ క్రికెటర్లతో వారు మాట్లాడే విధానం చాలా బాగుంటుంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ బాగుంది. తొలుత మా బౌలర్లు చాలా అద్భుతంగా బంతులేశారు. ఈ పిచ్‌పై 160-170 పరుగుల మధ్య టార్గెట్ ఉంటుందని ముందు భావించా. కానీ, అర్షదీప్, వరుణ్ చక్కటి బౌలింగ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. ఛేదనలో సంజు శాంసన్ మరో ఎండ్‌లో ఉండటాన్ని ఆస్వాదించా. ఐపీఎల్లో దూకుడుగా ఆడటం నాకు కలిసొచ్చింది. ఇప్పుడు మా జట్టులో అద్భుతమైన వాతావరణం ఉంది. ఇంగ్లండ్ పేస్ ను ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధమే. షార్ట్ పిచ్ బంతులతో వారు ఇబ్బంది పెడతారని తెలుసని అభిషేక్ వెల్లడించాడు.




# రంజీ బరిలో విఫలమైన స్టార్లు

- స్వల్పస్కోర్లకే అవుటైన రోహిత్, యశస్వి, గిల్, పంత్

న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీసుల్లో విఫలమై, ప్రతిష్టాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఫామ్ అందిపుచ్చుకోవడానికి రంజీ ట్రోఫీ బరిలో నిలిచిన భారత స్టార్ క్రికెటర్లు నిరాశపర్చారు. విరాట్ కోహ్లి మినహా.. రోహిత్, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైశ్వాల్, తదితరులు దేశవాళీ క్రికెట్లోకి మళ్లీ అడుగు పెట్టారు. కానీ, అంతర్జాతీయ మ్యాచుల్లో తడబడినట్లుగానే ఇక్కడా ఇబ్బందిపడ్డారు. స్టార్ ప్లేయర్లు.. రంజీ ట్రోఫీ ఎలైట్ మ్యాచుల్లో తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది.



### యశస్వి 4, రోహిత్ 3

జమ్ము కశ్మీర్‌తో జరుగుతోన్న మ్యాచ్‌లో ముంబయి తరఫున ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగారు. తొలి రెండు ఓవర్లు ఓర్పుగా ఆడారు. దూకుడుగా ఆడదామని అనుకొనేలోపు జైస్వాల్ (4) ఔటయ్యాడు. 19 బంతులు ఎదుర్కొన్న రోహిత్ (3) ఓ చెత్త షాట్ ఆడి పెవిలియన్‌కు చేరాడు. షార్ట్ పిచ్ బంతిని ఆడే క్రమంలో పుల్ చేయబోయిన అతడు మిడాఫ్ లో దొరికిపోయాడు. కెప్టెన్ అజింక్య రహానె (12), శ్రేయస్ అయ్యర్ (11) కూడా ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలదొక్కుకోలేదు.

### గిల్ 4, పంత్ 1

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా నియమితుడైన సంగతి తెలిసిందే. అతడు రంజీ ట్రోఫీలో పంజాబ్‌కు నాయకత్వం వహిస్తున్నాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్‌తో కలిసి గిల్ ఇన్నింగ్సును ప్రారంభించాడు. కానీ, 8 బంతులను ఎదుర్కొని నాలుగు పరుగులు చేసి అవుటయ్యాడు. ఇక సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ తరుపున బరిలోకి దిగిన రిషబ్ పంత్ 10 బంతులు ఆడి 1 పరుగు మాత్రమే చేసి అవుటయ్యాడు.

# రంజీ మ్యాచ్‌లో రాణించిన జడేజా

రంజీలో బరిలో దిగిన భారత్ స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రాణించాడు. ఢిల్లీతో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర తరుపున బరిలోకి దిగిన జడేజా బౌలింగ్లో (5/66)తో మెరవడంతో ఢిల్లీ 188 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని (60), యశ్ దుల్ (44), మయాంక్ గుసైన్ (38) రాణించగా.. రిషబ్ పంత్ (1) నిరాశపర్చాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌరాష్ట్ర మొదటి రోజు ఆట ముగిసేసరికి 5 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్‌లో 25 పరుగుల వెనుకంజలో ఉంది. హార్విక్ దేశాయ్ (93: 120 బంతుల్లో) సెంచరీకి కొద్దిదూరంలో ఔటయ్యాడు. జడేజా (38, 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) ఫర్వాలేదనిపించాడు. ఇంకా ఐదు వికెట్లు చేతిలో ఉండటంతో మిగతా ఆటగాళ్లు రాణిస్తే సౌరాష్ట్ర మంచి ఆధిక్యం సాధించే అవకాశముంది.

### 120కే ముంబయి ఆలౌట్

జమ్ము కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్లో రోహిత్ ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబయి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 120 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లుగా వచ్చిన రోహిత్ (3), యశస్వి జైస్వాల్ (4) ఘోరంగా విఫలమయ్యారు. కెప్టెన్ రహానె (12), శ్రేయస్ అయ్యర్ (11) కూడా నిరాశపర్చారు. శివమ్ దూబె డకౌటయ్యాడు. శార్దూల్ ఠాకూర్ (51, 57 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించకపోతే ఆ జట్టు పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి జమ్ము కశ్మీర్ 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 54 రన్స్ ఆధిక్యంలో నిలిచింది. శుభమ్ ఖజురియా (53), అబిద్ ముస్తాక్ (44) రాణించారు. అబ్దుల్ సమద్ (19) పరుగులు చేశాడు.

### మహారాష్ట్ర 258/7

బరోడాతో జరుగుతున్న మ్యాచ్‌లో మహారాష్ట్ర తొలి రోజు ఆట ముగిసేసరికి 7 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (10) విఫలమయ్యాడు.



### భారీ ఆధిక్యం దిశగా కర్ణాటక

కర్ణాటకతో జరుగుతున్న మ్యాచ్‌లో శుభమన్ గిల్ సారథ్యంలోని పంజాబ్ కేవలం 55 పరుగులకే కుప్పకూలింది. గిల్ (4) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. ఆ జట్టులో రమణ్ దీప్ సింగ్ (16) టాప్ స్కోరర్. తొలి రోజు ఆటముగిసే సమయానికి కర్ణాటక 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసి 144 రన్స్ ఆధిక్యంలో ఉంది. స్మరన్ రవిచంద్రన్ (83), అభినవ్ మనోహర్ (1) క్రీజులో ఉన్నారు.

### తన్మయ్, షేక్ రషీద్ సెంచరీలు..

హిమచల్ ప్రదేశ్ తో జరుగుతున్న మ్యాచ్‌లో హైదరాబాద్ భారీ స్కోరు దిశగా దూసుకుపోతోంది. మొదటి రోజు ఆట ముగిసేసరికి 2 వికెట్లు కోల్పోయి 291 పరుగులు చేసింది. ఓపెనర్లు తన్మయ్ అగర్వాల్ (137 నాటౌట్), అభిరత్ రెడ్డి (73) తొలి వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రోహిత్ నాయుడు (52) అర్ధ శతకం చేశాడు. తన్మయ్‌తో పాటు వరుణ్ గౌడ్ (21 నాటౌట్) క్రీజులో ఉన్నాడు.

పాండిచ్చేరితో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్రా మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 245 రన్స్ చేసింది. గుంటూరు కుర్రాడు షేక్ రషీద్ (105) శతకంతో సత్తాచాటాడు. శ్రీకర్ భరత్ (19) పరుగులు చేసి వెనుదిరిగాడు.



## జర్నలిస్టుగా పూజ

**పా**త్రల ఎంపికలో ప్రత్యేకతను చూపిస్తూ.. హిందీ, తమిళ చిత్రాల్లో జోరు ప్రదర్శిస్తున్న కథానాయిక పూజా హెగ్డే. ప్రస్తుతం ఆమె, బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'దేవా'. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్నారు. విడుదల సమయం దగ్గర పడుతున్నవేళ ప్రచార పర్వాన్ని వేగవంతం చేస్తోంది చిత్రబృందం. తాజాగా ఈ సినిమాలోని మోషన్ పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. ఇందులో రౌడీ పోలీసు అధికారిగా సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నారు షాహిద్. ఈ సినిమాలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా పూజ కనిపించనున్నట్టు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకుల అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. రాయ్ కపూర్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 31న విడుదల కానుంది.

## క్యాచీ ట్యూన్‌తో 'ఇచ్చుకుందాం బేబీ'

**మా**స్ కా దాస్ విశ్వక్‌సేన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'లైలా'. ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. సినిమాలో విశ్వక్ తొలిసారి లేడీ గెటప్‌లో నటిస్తుండటంతో.. మూవీలో అతడి పర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతుందా? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇక ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ అంచనాలను పెంచేలా ఉన్నాయి. తాజాగా మూవీనుంచి రెండో సింగిల్‌గా 'ఇచ్చుకుందాం బేబీ' అనే రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. హీరో హీరోయిన్ మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ ఆద్యంతం క్యాచీ ట్యూన్‌తో ట్రెండీ లిరిక్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. మ్యూజిక్ డైరెక్టర్ లియోన్ జేమ్స్ పాటను కంపోజ్ చేసిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. పాటలో విశ్వక్ సేన్ లుక్స్‌తో పాటు హీరోయిన్ ఆకాంక్ష శర్మ అందాల విందు యూత్‌ని ఆకట్టుకుంటున్నాయి. పూర్ణాచారి అందించిన లిరిక్స్ క్యాచీగా ఉండగా ఆదిత్య ఆర్‌కె, ఎంఎం మానసి పాటను చక్కగా ఆలపించారు.



## కన్నప్పలో ప్రభాస్‌కి సాంగ్?

**టా**లీవుడ్ నుంచి రాబోతున్న పలు భారీ చిత్రాల్లో మంచు విష్ణు హీరోగా నటిస్తున్న డ్రీం ప్రాజెక్ట్ "కన్నప్ప". ఇండియా వైడ్‌గా అనేకమంది స్టార్స్ సినిమాలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సైతం కీలక పాత్ర చేస్తున్నాడు. అయితే ప్రభాస్‌ది కేవలం క్యామియో రోల్ అన్న టాక్ ఇప్పటి వరకూ వినిపించింది. కానీ అంతకు మించే తనపై ట్రీట్ ఉంటుందన్న బజ్ మొదలైంది. ప్రభాస్ స్క్రీన్ టైం దాదాపు 20 నిమిషాలు మాత్రమేనన్న టాక్ నుంచి.. కన్నప్పలో ప్రభాస్ స్పెషల్ సాంగ్ కూడా చేస్తున్నాడని వినిపిస్తోంది. డాన్స్‌మాస్టర్ గణేష్ కంపోజ్ చేసినట్టు చెబుతున్నారు. దీనితో సినిమాలో ప్రభాస్ లిమిటెడ్‌గానే కనిపిస్తాడనుకుంటే.. కొన్ని ఊహించనివే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చూడాలి ప్రభాస్‌లాంటి స్టార్‌ని వీరు ఎలా హ్యాండిల్ చేశారో.



## వయసనేది ఇండస్ట్రీలో సమస్య కాదు

**వ**యసు అనేది ఇండస్ట్రీలో ఒక సమస్య కాదని సీనియర్ నటి మనీషా కొయిరాలా అన్నారు. సీనియర్ నటీమణులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జీవించి ఉన్నంత వరకు సంతోషంగా, సంతృప్తిగా ఆరోగ్యంగా ఉండాలనకుంటున్నట్లు తెలిపారు. "ఇండస్ట్రీలోని సీనియర్ నటీమణులకు ముఖ్యమైన పాత్రలు ఇవ్వాలి. వృద్ధాప్యం అనేది వినోద పరిశ్రమలో ఒక సమస్య కాదు. కానీ, ఇది పరిష్కరించాల్సిన సామాజిక సమస్య. ఎందుకంటే హీరోల వయసు గురించి ఎవరూ కామెంట్స్ చేయడం నేను వినలేదు. ఈ విషయంలో మహిళలనే ట్రోల్ చేస్తారెందుకు?. సినిమాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఆమెకు తల్లి, సోదరి పాత్ర ఇద్దాం అని అంటారు. కానీ, మహిళలు ఎలాంటి పాత్రలైనా చేయగలరు. యాక్షన్ పాత్రలనైనా అలవోకగా చేయగలరు. గతంలో ఎంతో మంది సీనియర్ హీరోయిన్లు దీన్ని నిరూపించారు. నేను కూడా ఎలాంటి పాత్రనైనా సవాలుగా తీసుకొని చేస్తా. ఇప్పటికీ ఇంకా కొత్త పాత్రలు చేసి నన్ను నేను నిరూపించుకోవాలనుకుంటున్నా. ఆర్టిస్టుగా ఎదగాలని కోరుకుంటున్నా. వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే. 50 ఏళ్లు దాటిన తర్వాత కూడా మనం ఒక అద్భుతమైన జీవితాన్ని గడపగలం. ఏజ్ అనేది సమస్య కాదని ప్రపంచానికి చూపాలి. రానున్న తరాలకు మార్గదర్శి కావాలి. నేను జీవించి ఉన్నంత వరకు సంతోషంగా, సంతృప్తిగా ఆరోగ్యంగా ఉండాలనుకుంటున్నా. ఇదే ఆశయంతో జీవిస్తున్నా" అని చెప్పారు.



## చాలా రిహార్సల్స్ చేశా..

**బా**లీవుడ్ హీరో విక్కీ కౌశల్, స్టార్ హీరోయిన్ రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'చావా', పీరియాడిక్ డ్రామాగా రూపొందిన సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ముంబయిలో దీని ట్రైలర్ రిలీజ్ వేడుక ఘనంగా జరిగింది. అందులో రష్మిక



రిటైర్మెంట్ గురించి సరదాగా మాట్లాడారు. ప్రస్తుతం ఆ కామెంట్స్ వైరల్‌గా మారాయి.

"ఈ సినిమాలో శంభాజీ భార్య ఏసుబాయిగా నటించే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ఒక నటిగా నాకు ఇంతకుమించి ఏం కావాలి. ఈ సినిమా తర్వాత నేను సంతోషంగా రిటైర్ అవ్వగలను అని దర్శకుడితో ఒక సందర్భంలో చెప్పాను. అంత గొప్ప పాత్ర ఇది. దీని షూటింగ్ సమయంలో ఎన్నోసార్లు భావోద్వేగానికి గురయ్యా. ట్రైలర్ చూశాక కూడా ఎమోషనల్ అయ్యా. విక్కీ కౌశల్ ఇందులో నాకు దేవుడిలా కనిపిస్తున్నాడు. ఈ సినిమా కోసం డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ నన్ను సంప్రదించినప్పుడు ఆశ్చర్యపోయా. ఏమీ ఆలోచించకుండా వెంటనే అంగీకరించా. ఈ పాత్ర కోసం ఎన్నో రిహార్సల్స్ చేశా. టీమ్ అంతా ఎంతో సహకరించింది. ఇందులోని పాత్రలు అందరినీ ప్రభావితం చేస్తాయి" అని రష్మిక చెప్పారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన చిత్రమే 'ఛావా'. ఇందులో శంభాజీ భార్య ఏసుబాయిగా రష్మిక కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన దీని ట్రైలర్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. "సింహం లేకుండా ఉండొచ్చు కానీ.. ఆ సింహానికి పుట్టిన ఛావా ఇంకా బతికే ఉంది.. మరాఠాలను సవాలు చేయడానికి ధైర్యం చేస్తే మొఘల్ సామ్రాజ్యాన్నే లేకుండా చేస్తాం.." అంటూ సాగే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి.